అమృతాంజన్
డెర్మల్ ఆయింట్‌మెంట్

హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
మంగళవారం
13 2 1979
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Posted to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 65
సంచిక : 308
పుటలు 6
వెల : 30 పైసలు

ఆ మ్మో కం
సమరూపాల్ని వాడ్కి, పోరుపాలల వాడ్కి, పద్మినుకోవాడ్కి, పాలాలో యువతులకు, కుంకుమాక్షరులకు, ఆర్.టి.సి. వాడ్కి, స్కిల్ కొట్టేవాడ్కి, లారీలకు, ఆటోస్కూటర్లకు, అంత్ర యువకులకు ఉపయోగించు పసుపు కా 2లీటరు ఉన్నవి. ఇంటికొచ్చి కా పేరింగులకు, పార్టీపనులకు చక్కగా ఉపయోగపడును. 8'×4 అ.కి.గల్గిన ఇన్నుగలవారికు. చక్కగా కాకలగల తమ అడ్రసు తెలుప ప్రార్థన.
నవరంగ్ ఇండస్ట్రీస్,
నవరంగ్‌టాకీస్ వద్ద, విజయవాడ-2 ఫోన్ 74919

పంచశీలభావంతో భారత్-చైనా సమస్యల పరిష్కారానికి కృషి

వాజపేయి హువా ప్రకటన: నేడే చర్చలు

పెకింగ్, ఫిబ్రవరి 12: శాంతియుత సహజీవన (పంచశీల) మంత్రాల భావంతో, నిజాయితీతో రెండు దేశాలు కృషి చేస్తే, ఉభయదేశాల మధ్య వున్న సమస్యలను పరిష్కరించుకోవచ్చునని ఉభయదేశాల మధ్య స్నేహ సహకారాలు నెలకొనుటకు విదేశాంగమంత్రి శ్రీ వాజపేయి, చైనా విదేశాంగమంత్రి శ్రీ హువాంగ్‌హువా అన్నారు.

రెండు దేశాల మధ్య సున్నితమైన సరిహద్దు సమస్య కైనా, పరస్పర సంబంధాలను మామూలుస్థాయికి తెచ్చే విషయంపైనా రెండు యుక్కడ ఉన్నత స్థాయిలో భారత-చైనా సంప్రదింపులు ప్రారంభమవుతున్నాయి.

రెండు దశాబ్దాల అనంతరం, భారత విదేశాలలో అతిథులుగా ఈ చర్చలు జరుగబోతున్నాయి.

శ్రీ వాజపేయి యుక్కడ విలేకరులతో మాట్లాడుతూ, శ్రీవాజపేయి యుక్కడకు రాకముందు యుక్కడ ఉన్నత స్థాయిలో భారత-చైనా సంప్రదింపులు ప్రారంభమవుతున్నాయి.

శ్రీ వాజపేయి గత ఏడాది అక్టోబరు నెలలో అతిథులుగా ఈ చర్చలు జరుగబోతున్నాయి.

శ్రీ వాజపేయి యుక్కడ విలేకరులతో మాట్లాడుతూ, శ్రీవాజపేయి యుక్కడకు రాకముందు సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవడానికి భారత విదేశాంగమంత్రి శ్రీ వాజపేయి, చైనా విదేశాంగమంత్రి శ్రీ హువాంగ్‌హువా అన్నారు.

రెండు దేశాల మధ్య సున్నితమైన సరిహద్దు సమస్య కైనా, పరస్పర సంబంధాలను మామూలుస్థాయికి తెచ్చే విషయంపైనా

కనిపించుట లేదు

[illegible] 26-5-1978 [illegible] 1978 సంవత్సరం [illegible] 15 సంవత్సరాలు [illegible] 5 అడుగుల ఎత్తు ఉంటుంది.

శ్రీ కాళంగరు:

బాల్ బ్యాడ్మింటన్‌లో ఆంధ్రయువకుల ఓటమి

[illegible] 10-29, 12-29 [illegible] 29-5, 29-6 స్కోరులో పరాజయం. [illegible] 29-16, 20-17 స్కోరులతో, [illegible] 29-10, 29-12 స్కోరులతో [illegible] 29-20 [illegible] హైదరాబాద్, [illegible] 20-4, 29-3 స్కోరు తేడాతో [illegible] 19-29, 29-24, 20-10 స్కోరులతో, [illegible] 29-21 29-25 స్కోరులతో పరాజయం.

[illegible] 29-4, 29-[illegible] 7, 29-17 స్కోరులతో [illegible] 4-29, 29-12 స్కోరులతో, [illegible] 29-10, 29-3 స్కోరులతో పరాజయం.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఆటవిశాఖ మంత్రి శ్రీ నిజాంపట్టి తాడిపత్రిలో "మారథాన్ ఫిల్మ్" షూటింగ్ ప్రారంభోత్సవ దృశ్యం. ఇందులో శాసన సభ్యుడు శ్రీ డి. వెంకటరెడ్డి, శ్రీ ఎస్. వి. సుబాన్, శ్రీ భాదర్ మొహిద్దిను చౌదరి అబ్దుల్ గార్లను చదవవచ్చు.

జయప్రకాశ్‌తో దలైలామా భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: చైనా ఆధ్వర్యం దుష్ప్రచారం తాము టిబెట్‌ను నందర్శించదలచుకోలేదని దలైలామా చెప్పారు.

ఆయన శ్రీ జయప్రకాశ్‌నారాయణతో 10 నిముషాలు మాట్లాడారు. శ్రీ జయప్రకాశ్‌నారాయణతో మీరు ఇటీవల చైనా ఆహ్వానమిస్తున్న స్వేచ్ఛావిధానం గురించి మాట్లాడారా అని పత్రికా విలేకరులు అడుగగా "శ్రీ నారాయన్ గొప్ప నాయకులలో ఒకరు. కాబట్టి మేము, మా దేశీయానికి మద్దతు ఇచ్చేవారిలో అత్యంత గొప్పవారు" అని దలైలామా పేర్కొన్నారు.

ప్రపంచ బాషా ప్రతిపత్తి పొందుతున్న హిందీ

— శ్రీ వాజ్‌పేయీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: హిందీ ప్రపంచ భాషలలో ఒకటిగా రూపొందుతున్నదని విదేశాంగ శాఖమంత్రి శ్రీ వాజ్‌పేయి ఒక రేడియో ప్రసార కార్యక్రమంలో చెప్పుకొచ్చారు.

ప్రపంచంలోని అనేక దేశాలలో హిందీ మాట్లాడబడటమే గాక, కొన్ని చోట్ల పరిపాలనలో కూడా వాడబడుతున్నది దని, భారత దేశానికి వెలుపల 95 విశ్వ విద్యాలయాలలో హిందీ బోధింపబడుతున్నదని ఆయన వివరించారు.

ఐక్యరాజ్య సంస్థలో ఉత్తరింపబడిన భాషలలో ఒకటిగా హిందీకి స్థానం కల్పించేందుకు కృషి జరుగుతున్నదని ఆయన అన్నారు.

తాను మొదటిసారిగా విదేశాంగ శాఖ మంత్రిగా ఐక్యరాజ్య సమితిలో హిందీ ప్రసంగించినప్పుడు, అంతకు పూర్వమే భారత దౌత్య శాఖకు చెందిన శ్రీ సిపాన్ని ఒక యూనిట్ మొదటి సమావేశంలో హిందీలో ప్రసంగించిన విధానం తెలుసుకొని ఎంతో సంతోషించాను అన్నారు శ్రీ వాజ్‌పేయి.

ఆ దేశాల్లో హిందీ పుస్తకాలు, పత్రికలకు గిరాకీ పెరిగిందని, ఒక ఢిల్లీ ప్రచురణకర్త ఒక సంవత్సరంలో రు. 25 లక్షల విలువైన హిందీ పుస్తకాలు విగ్రహవతి దేశాలకు ఆయన తెలియజేశారు.

అనేక దేశాలలో హిందీలో స్వతంత్ర రచనలు కూడా వస్తున్నాయని, భారత దేశంలో పాఠకులు ఆ కొత్త సాహిత్యంలో ఆసక్తి చూపడం శుభసూచి అయిన అన్నారు.

హిందీలో రచనలు చేస్తున్న విదేశీ పండితులు భారత దేశానికి, తమ దేశాలకు మధ్య సాంస్కృతిక అంధవ్యాప్తి అందరికీ డంలో చాలా ఉపయోగకరమైన సేవ చేస్తున్నారని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

(రేపటి కాలం తరువాయి)

మనిషిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

సూపరింటెండింగ్ ఇంజనీరు (ప్రాజెక్ట్స్) సర్కిల్ వారి కార్యాలయం, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్.

మడి బజార్, హైదరాబాద్—500012 (వి. పి.)

No. 259/PRS/79

టెండరు నోటీసు

No. 4/SE(P)/DB/MCH/78-79 Dated: 8-2-1979

1. ఈ క్రింద తెలిపిన పనిని చేయుటకై యీ డిపార్టుమెంటుచే వారీ చేయబడిన నీర్నీత ఫారముల యందు నీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీరు (ప్రాజెక్ట్స్ సర్కిల్) మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారిచే మడిబజార్ హైదరాబాద్—500012 నందు గల తమ కార్యాలయమునందు తేది 26—2—1979 వాడు మ. 3 గం.ల వరకు అందుకొనబడి అదేరోజు సా. 3.30 గం.లకు తెరువబడును.

2. మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ నందు క్రొత్త నిబంధనల ప్రకారం తాము రిజిస్టరు కాబడని టెండరుదారులు రిజిస్టరు కాబడి క్రొత్త నిబంధనల మేరకు రెన్యువల్ చేయించుకొనవట్టి టెండరుదారులు టెండరు పెట్టుకొనుటకు పూర్వం రిజిస్టరు కాబడవలెను లేదా రెన్యువల్ చేయించుకొనవలెను. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎట్టి పరిస్థితుల యందును తిరిగి యివ్వబడదు. ఒకవేళ టెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పంపగోరిన యెడల పోస్టలు బార్జీలు నిమిత్తం అదనంగా రు. 5.00 చెల్లించవలెను. అయితే పోస్టులు ఆలస్యములకు నష్టములకు యీ డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

3. (ఎ) టెండరు డాక్యుమెంట్లు ఖరీదును స్పెషల్ ఆఫీసర్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారిపేర్న మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఖజానా యందు చలాన రూపంలో చెల్లించి నందరు చలానాను టెండర్లతో పాటు దరఖాస్తునకు జతపర్చి దరఖాస్తుదారుని యొక్క పూర్తి చిరునామాను వ్రాసి పంపవలెను.

(బి) ధరావత్తు క్రింద చలాను లేదా డిమాండ్ డ్రాఫ్టులు వినా చెక్కులు లేదా లోకము అంగీకరింపబడదు. చలాను లేదా డిమాండు డ్రాఫ్టును టెండరుతో పాటు పంపవలెను. ధరావత్తు సొమ్ము డిపాజిట్ లేకుండా దాఖలు చేయు టెండర్లు ఖచ్చితంగా తిరస్కరింపబడును. ధరావత్తు సొమ్ము డిపాజిట్‌ను స్పెషల్ ఆఫీసర్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారిపేర్న మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఖాతాకు చెందునట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, సిటీ బ్రాంచి పత్తర్‌గట్టి హైదరాబాద్—500002 ఏ. పి. నందు "ఎ" డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ (1) పర్సనల్ డిపాజిట్స్" అను హెడ్ ఆఫ్ అకౌంటునకు టెండరు నోటీసు నందు పేర్కొనవలసినట్లు చెల్లింపవలెను.

4. ఏ కారణం తెలియపర్చకుండా ఏ టెండరునైనా పూర్తిగా లేక పాక్షికంగా లేదా అన్నీ టెండర్లను తిరస్కరించుటకు టెండర్లను అంగీకరించు అధికారి రిజర్వు చేసుకొనియున్నారు. టెండరునకు దరఖాస్తు చేయవలసిన ఆఖరు తేది 22—2—1979 వాడు సా. 4 గం.ల. షెడ్యూళ్లు లభించు తేది 23—2—1979 నుండి. (ఆఫీసు పని చేయు వేళలలో).

5. పోటీవిక్స్ప్లాంట్ గల కాంట్రాక్టర్లు మాత్రమే టెండరునకు దరఖాస్తు చేయుటకు మరియు టెండరునందు పాల్గొనుటకు అర్హులు.

ఇతర వివరములు మడిబజార్ హైదరాబాద్—500012 హైదరాబాద్—వి.పి. నందు గల సూపరింటెండింగ్ ఇంజనీరు (ప్రాజెక్ట్స్ సర్కిల్) వారి కార్యాలయం మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారి నుండి కార్యాలయము పనిచేయు వేళల యందు పొందవచ్చును.

పనుల నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము	అప్పగింత పన్నుచేరి టెండరు డాక్యుమెంట్ ఖరీదు	పని పూర్తికి గడువు	కాంట్రాక్టరు తరగతి
1.	జుబిలీ హిల్స్ రోడ్ (ఫలక్‌నామా) నుండి చంద్రాయణ గుట్ట వరకు ప్రస్తుతం గల బిటి రోడ్డును అభివృద్ధి చేయుట మరియు బలపర్చుట.	డి.డి. లేదా చలానా ద్వారా రు. 10000 మరియు బ్యాంక్‌గ్యారంటీ ద్వారా రు. 26500	రు. పై. 54.90	4 నెలలు	2 మరియు ఆపై తరగతులు

సూపరింటెండింగ్ ఇంజనీరు,
(ప్రాజెక్ట్స్ సర్కిల్)
మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్.

డేవిస్‌కప్ టెన్నిస్ డబుల్స్‌లో భారత్ గెలుపు

మద్రాసు, ఫిబ్రవరి 11: టూర్పు మండలం డేవిస్ కప్ టెన్నిస్ డబుల్స్ పోటీలో భారత్ నిన్న ఆస్ట్రేలియాపై గెలుపొందింది. అంతకుముందు జరిగిన రెండు సింగిల్స్ లోను ఆస్ట్రేలియా గెలిచింది.

డబుల్స్‌లో భారతీయ ఆటగాళ్లు విజయ్ అమృతరాజ్, ఆనంద్ అమృతరాజులు ఆస్ట్రేలియాకు చెందిన రోజ కాప్, జన్ మాథర్స్‌లను 156 నిముషాలలో 6—8, 6—4, 6—1, 6—3 స్కోరులో వోడించారు. దీనితో స్కోరు 2—1 అయింది. నేడు జరిగే రివర్స్ సింగిల్స్ రెండింటిలో భారత్ గెలుపొందితేనే ఈ పోటీలో భారత్‌కు విజయం లభిస్తుంది.

గ్రామాలకు తాలూకా జిల్లా స్థాయికి డైరెక్ట్ డయలింగ్ పద్ధతి

కాకినాడ, ఫిబ్రవరి 12

గ్రామాలనుండి తాలూకా, జిల్లా స్థాయిలకు డైరెక్టు డయలింగ్ పద్ధతి ఏర్పాటు చెయ్యడానికి తంతి తపాలాశాఖ ప్రతిపాదించినట్లు జనరల్ మేనేజరు శ్రీ టి. హనుమాన్ చౌదరి ఇక్కడ వెల్లడించారు.

గ్రామాలలో టెలిఫోను డిపాజిట్టులు రూ. 800 నుండి రూ. 100 తగ్గించటానికి ఆయన సిఫార్సు చేసినట్లు తెలిపారు. గ్రామీణ వసరులను అభివృద్ధి పరచడమే కాకుండా, టెలిఫోను సౌకర్యాల అభివృద్ధిని గూడా దృష్టి లో పెటు కొని ఈ సిఫార్సులు చేశామని చెప్పారు.

కాకినాడ నుండి, ఎర్నాకులం, బెంగుళూరు తదితర ప్రధాన నగరాలకు (టంకు డయలింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

కాకినాడలోని ఎక్స్ఛేంజికి సుమారు 300 కాదా అని తేల్చడానికి పుస్తకాల విచారణ అదనపు రైన్ల విస్తరణ కార్యక్రమ ఉత్పత్తి లను పరీక్ష చేసేవారని బ్రిటన్ పత్రిక వంటో ఆయన పై విధంగా చెప్పారు. న్యూ సాస్టైటీ వెల్లడించింది. శ్రీ ఎస్. నారాయణ అధ్యక్షతనహిదారు.

(రేపటి కాలం చూడుడు)

వృద్ధాప్య పరీక్ష

లండన్, ఫిబ్రవరి 12: బ్రిటన్‌కు వలస వచ్చే స్త్రీలకు కన్యాత్వ పరీక్షలు జరిగినట్లే పురుషులకు కూడా మరో దారుణమైన పరీక్ష జరుగుతూ వుండేదని తెలిసింది.

పురుషులు బ్రిటన్‌కు వలస రావాలంటే వారు అక్కడ స్థిరపడిన వారిపై ఆధారపడిన వారు అయి వుండాలి, అలా ఆధారపడటానికి కూడా 65 ఏళ్ళకు పైబడిన వారు అయి వుండాలి.

వచ్చేవారు 65 ఏళ్ళ పైబడిన వారా కాదా అని తేల్చడానికి పురుషుల బీజములను పరీక్ష చేసేవారని బ్రిటన్ పత్రిక వంటో ఆయన పై విధంగా చెప్పారు. న్యూ సాస్టైటీ వెల్లడించింది.

(రేపటి కాలం తరువాయి)

పామోలిన్ వేరుసెనగ నూనె ధరలు తగ్గుదల

మద్రాసు, ఫిబ్రవరి 11: శీతాకాలపు వేరుసెనగ సీజను పూర్తి కావస్తోంది. ఆంధ్ర, కర్నాటకలో వేరుసెనగ వేరు నొక్కడం ఆరంభమయిందని తెలియవస్తోంది. తమిళనాడు కేంద్రాల్లోకి వేరు సీజన్ ముందుకు వస్తే వంట నూనెలాభరులోనూ, మార్చి ప్రథమార్థంలోను రావడం ఆరంభమవుతుందని భావించబడుతోంది. దక్షిణార్కాటు, ఉత్తరార్కాటు మార్కెట్లకు రోజువారీగా వేరుశెనగ రావడం ఈ వారం 70/80 టన్నుల వరకు ఉంది. పక్క ధరలు 80 కె.జి.ల బస్తా రు. 250 నుండి 260 వరకు ఉన్నాయి.

వేరుసెనగ నూనె వ్యాపారం నీరసం వారం మండే శనివారం వరకు మందంగా ఉండి రెడి వరధరాలు క్వింటాలుకు రు. 10 ల ధర తగ్గింది. సోమవారం నాడు క్వింటాలు రు. 665 ధర మీద 28 క్వింటాల్ల చేతులు మారింది. మంగళవారంనాడు రు. 660 ధర మీద 38 క్వింటాల్ల అమ్మకం జరిగింది. బుధవారంనాడు ధర లేమీ మారలేదు. రు. 660 ధర మీద 76 క్వింటాలుల వ్యాపారం జరిగింది. గురువారంనాడు ధరలో మార్పు లేదు గాని శుక్రవారం నాడు మరో రు. 5 ల తగ్గి అమ్మకం దార్లు క్వింటాలు రు. 655కు అమ్మ జూపినా వ్యాపారం మాత్రం ఏమంత జరగలేదు. శనివారం మధ్యాహ్నం ధర క్వింటాలు రు. 655లు ఉంది.

పామోలిన్ కొత్త పరుకు వచ్చినందుకు గ్రా ఈ వారం ధర క్వింటాలుకు రు. 15లు తగ్గింది. వారం తొలి భాగంలో క్వింటాలు రు. 645ల ధర మీద 30 డ్రమ్ములు (పన్నులు అదనం) అమ్మకం జరిగిన తర్వాత ధరలు తగ్గు ముఖం పట్టాయి. ఆ తర్వాత రు. 640ల ధర మీద (పన్నులు అదనం) 150 డ్రమ్ములు అమ్మకం అయినాయి. వారం మధ్యలో రు. 640ల ధర మీద 76 క్వింటాలులు విక్రయమయినాయి. ఆ తర్వాత ధర రు. 635లకు పడిపోయింది గాని అమ్మకాలు జరగలేదు.

మార్కెట్ ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 11: గత వారాంతంలో ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

బియ్యం వెయ్యి కిలోలకు 75 కిలోలు —

మొదటి రకం రు. 180—190
రెండవ రకం రు. 170—175
అయిక్వింటాల్ రూ. 170—175
పొన్ని 75 కె.జి. రు. 155—160
చిల్లరధర కిలో రూ. 2.00—2.60

ఉప్పుడు బియ్యం:—
పొన్ని (75 కె.జి. కొత్త) 125—130
ఎం. ఆర్. 20 [కొత్త] 125—180
చిల్లరధర కిలో 1.60—2.30
మొక్కజొన్న క్వింటా రూ. 90
పప్పు క్వింటా రూ. 73
పొట్టు క్వింటా రూ. 70
రాగి 90 కె.జి రూ. 68
శనగలు క్వింటాలు రూ. 220—225
శనగపప్పు క్వింటా రూ. 260—265
చిల్లర ధర కిలో రూ. 2.80
కందులు క్వింటా రూ. 290—300
కందిపప్పు 90కి. 345—500
చిల్లర ధర కిలో రూ 4.40—4.60
పెసలు క్వింటా [అకోలా] రు. 290—300
పెసరపప్పు 90 కె.జి. రు. 330—365
చిల్లరధర కిలో. రు. 4.00—4.20
పెసలు క్వింటా. 380
పెసరపప్పు 90 కిలో రూ. 350—400
చిల్లరధర కిలో రూ. 4.40—4.80
మినుప్పి క్వింటా. [రామ్‌నాడ్] రు 630—640
పొరి రూ. 600—640
నాగపూర్ 650—660
చిల్లరధర కె.జి. రు. 5.40
ధనియాలు [గుంటూరు] క్వింటా. రు. 220—250
చిల్లర ధర కిలో రు. 2.60—2.80
వెల్లుల్లి క్వింటా. [పెద్దవి] కొత్తవి రు. 500—520
[చిన్నవి] రూ. 400
చిల్లరధర కిలో. రూ. 5.60—6.60
చింతపండు క్వింటా.
1977 రూ. 950—1000
1978 స్పెషల్ రు. 1100—1200
మొదటిరకం రు. 1000—1050
రెండవ రకం రు. 950—970
1979 [స్పెషల్] రు. 600—650
మొదటిరకం రు. 450—500
రెండవ రకం రు. 350—400
చిల్లరధర (పాతది) రు. 9.00—13.00
కొత్తది రు. 5.50—8.00
బెల్లం క్వింటా [స్పెషల్] రు. 150—160
మొదటిరకం రు. 140—145
రెండవరకం రు. 130—135
చిల్లరధర రు. 1.50—2.20
కుంకుడు కాయలు క్వింటాల్:—
కొత్తవి రు. 350
చిల్లర ధర రు. 4.75



పానుమకొండ నుండి కొట్టనల్లి, రామావరం బస్సులను శ్రీ పి. నర్సింగరావు రోడ్డు రవాణాసంస్థ అధ్యక్షులు ప్రారంభోత్సవం చేసిన చిత్రం పటోలో శ్రీ బి. బి. కృష్ణయ్య డిప్యూటి ఏరియా మేనేజర్ వరంగల్, శ్రీ చెన్నారెడ్డి జిల్లా మేనేజర్ వరంగల్, శ్రీ జి హిరు ద్దీన్ జిల్లా మేనేజర్ హనుమకొండ గలరు.

ఆ ఖరు తేదీ 16-2-1979

గుప్తాజీ వారు శుక్రవారం రోజున ప్రదర్శనను ముగించుచున్నారు

ఆఖరి 4 రోజులు మాత్రమే!

భలే ప్రదర్శన - భలే స్టాకులు — మంచి అవకాశం - వారీ డిస్కౌంట్లు

ఇప్పుడే కొని అదా చేయండి — మీకిది ఆఖరి అవకాశము!

SPOT OFFER FOR TODAY ONLY

	అసలు ధర రూ. పై.	బాంబే ధర రూ. పై.	ఇప్పుడు మీధర రూ. పై.
బాంబే డైయింగ్ మిల్స్ బ్రిక్ డెనిమ్ న్యూటింగ్స్	11—20	7—50	5—45
బాంబే డైయింగ్ క్లాత్ డబుల్ బెడ్‌షీట్ షీట్స్	28—50	22—50	15—75
బాంబే మిల్స్ ప్రింటెడ్ పిల్లోకవర్స్	3—00	2—25	1—70
బాంబే మిల్స్ ప్రింటెడ్ బెడ్‌షీట్స్	16—50	12—50	9—60
న్యూలియల్ హి—సెన్ సర్టింగ్	38—00	27—00	16—90
జపి ఫ్లానెల్ బ్లాంకెట్స్	13—50	6—50	4—25
స్ట్రిప్ ఫ్లానెల్ బ్లాంకెట్స్	25—00	16—00	12—25
ప్రింటెడ్ ఫ్లానెల్ బ్లాంకెట్స్	32—00	28—00	17—75
వైలన్ కాట్టన్ నెట్ వైట్	12—50	6—50	3—35
లేటెక్స్ గట్టి పిల్క్ బాక్స్.	145—00	85—00	65—50
బిగ్ సైజు పిల్లోకవర్స్.	4—50	3—00	2—10
లేడీస్ ఏ ప్యాంటీస్.	4—50	2—50	1—60
మధురా మిల్స్ ఫ్యాన్సీ పారిటున్నర్ న్యూటింగ్స్	90—00	55—00	39—00
బాంట్స్ ఫ్యాన్సీ పుల్‌షర్ట్స్.	45—00	18—00	9—25

నవీన స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలపై 50% తగ్గింపు.

NATIONAL TEXTILE FAIR '78

ఎస్. డి. హాల్,
రాంకోఠి, హైదరాబాద్

సమయం: ఉ. 10 గంటల నుండి 1, మరియు సా. 3—30 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు.

వెనుకబడిన తరగతులకు 50 శాతం రిజర్వేషన్: నరసప

చిత్తూరు, ఫిబ్రవరి 12: రాష్ట్ర విస్తరణపై పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె. బి. నరసప్ప ఫిబ్రవరి 10న చిత్తూరు జిల్లాలో జరిగిన వెనుకబడిన తరగతుల మహా సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర జనాభాలో 55 శాతంగా ఉన్న వెనుకబడిన తరగతుల వారి ప్రయోజనాలను పరిరక్షించడం కోసం వివిధ సంస్థలలో నియమించబడిన స్థానాలలో 50 శాతం వెనుకబడిన వారికి రిజర్వు చేయడానికి నిర్ణయం జరిగిందని తెలియజేశారు.

జిల్లా వెనుకబడిన తరగతుల సభలలో చేసిన తీర్మానాలన్నీ హైదరాబాదులో మార్చి నెల చివరి వారంలో జరిగే రాష్ట్ర స్థాయి మహాసభలలో తగు రీతిలో పరిశీలిస్తారని కూడా ఆయన అన్నారు. చిత్తూరు జిల్లాలో వెనుకబడిన తరగతుల ప్రజలలో నెలకొనిన స్థితిగతులకు అయన సంతృప్తి వ్యక్తం చేశారు. వెనుకబడిన తరగతుల ప్రజల తమ సమస్యలను పెంచుగు పరచడానికి ఉపయోగపడే అనేక తీర్మానాలు తయారు చేయడానికి వివిధ సంఘాల ప్రతినిధులు ప్రదర్శిస్తున్న శ్రద్ధను కూడా ఆయన ప్రశంసించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఓ. రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రొఫెసరు కె. మార్కండేయులు, రీజనల్ శ్రీవారు పుమిలిల్లనాయకుడు తాపి. ఎం. కృష్ణ "పత్రికేసు" సంపాదకులు శ్రీ ఎం. ఆర్. చంద్ర, శ్రీ ఆర్. వెంకటస్వామి, శ్రీ కె. సిద్ధయ్య నాయుడు, శ్రీ టి. ఎస్. రంగన్ శ్రీనివాస అయ్యంగార్, శ్రీ కె. సభా కూడా ప్రసంగించారు.

అంతకుముందు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీ యు. సుబ్రహ్మణ్యం, అతిథులకు స్వాగతం పలికారు. బలహీన వర్గాల కార్య నిర్వాహక అధికారి శ్రీ ఎం. లక్ష్మీ నారాయణ రావు వందన సమర్పణ చేశారు. సమావేశ, పౌర సంబంధ శాఖ వారు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

తర్వాత పాడి పశువులు, దుక్కి టెద్దులు, మొదలైన వాటిని కొనుగోలు చేసుకునేందుకు చిత్తూరు, గంగాధర, నెల్లూరు పంచాయితీ సమితులకు చెందిన వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాల వారికి రు. 7 లక్షల మొత్తాన్ని రుణంగా మంత్రి పంపిణీ చేశారు. ఈ రుణాలను రాష్ట్ర పీడిత ప్రాంతాల కార్యక్రమం జాతీయం చేయబడిన బాంకులు, జిల్లా సహకార కేంద్ర బాంకుల వారు మంజూరు చేశారు.

ఇంజనీరింగ్ పరిశ్రమలపై సదస్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ఇంజనీరింగ్ పరిశ్రమల సమస్యలపై సదస్సు ఫిబ్రవరి 16 నుండి 18 వరకు జరుగుతుంది. ఈ సదస్సు పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. జంజాటీ అన్నారు.

జనాభా సమస్య అధిక జనాభా కాదు, వనరులలోటు: మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: భారతదేశంలో జనాభా సమస్యగా భావించడానికి కారణం అది ఎక్కువగా ఉండడం కాదు. ఉత్పత్తి వనరులలోటువల్ల అలా అనిపిస్తుంది అని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ మొన్న ఒక అంతర్జాతీయ సమావేశంలో వివరించారు.

భారత జనాభా ఇంగ్లాండు జపానులలో ఉన్నంత స్థాయిలో పెరిగితేనే శ్రీ మొరార్జీ అన్నారు. ఆ దేశాల్లో జనసాంద్రత చాలా ఎక్కువ. అయినప్పటికీ భారతీయులకు జనాభా సమస్య తీవ్రంగానే అనిపిస్తున్నది. ఇది సమస్య అనిపించడానికి కారణం పేదరికం అభివృద్ధి లోటు మాత్రమేగాని జనాభా నిజానికన్న కాదు అన్నారాయన. భారత్‌ను అధిక జనాభా గల దేశంగా పరిగణించడంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ మొరార్జీ— ఉత్పత్తి సాధనాలు ప్రజలకు అందిస్తే ఈ జనాభా భారతదేశానికి ఎంతమాత్రం భారం కాదు అని అన్నారు.

ఉత్పత్తి వనరులు సరిగా లేకపోతే జనాభా యిబ్బంది కల్గిస్తుంది. భారతదేశంలో అందే భయం కారణమదే.

సమస్యలకు సంబంధించిన వాస్తవాలన్నీ తప్పుగా చిత్రిస్తే పరిష్కారాలు కూడా తప్పుగా అవతరిస్తాయి. మీరు వాస్తవాలు గ్రహించకపోతే మీరు వాటిపై వచ్చే నిర్ణయాలు మిమ్మల్ని అసలు సమస్యకు దూరం చేస్తాయి అ శ్రీ మొరార్జీ జాగ్రత్తలను హెచ్చరించారని.

ఎస్. ఎస్. సి. విద్యార్థుల పరీక్ష రుసుం చెల్లింపులో ఇబ్బందులు

హైదరాబాద్, ఫిబ్రవరి 12: ఎస్.ఎస్.సి., ఇంటర్ విద్యార్థులు తమ పరీక్ష ఫీజు గన్ పౌండ్రీలోని స్టేట్ బాంకు ఆఫ్ హైదరాబాదులో మాత్రమే చెల్లించే విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను విద్యామంత్రి దృష్టికి తెచ్చామని జాతీయ విద్యార్థి యూనియను రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ జలీల్ పాషా ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు తమకు దగ్గరలోని ఎస్. బి. హెచ్. బ్రాంచీలో పరీక్ష ఫీజు కట్టేందుకు వీలుగా నిర్వాట్లు చేయవలసినదిగా ఆయన కోరారు. గన్‌పౌండ్రి లోని ఎస్. బి. హెచ్. బ్రాంచీలో మాత్రమే పరీక్ష ఫీజు కట్టడానికి నిర్వాట్లు చేసినందున పల్లె విద్యార్థులు గంటల తరబడి పెద్ద క్యూలలో నిలబడ వలసి వస్తోందని ఆయన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లాలోనికి ఇక్కడ నిర్వాట్లు లేని సదస్సులో 16 జిల్లాల వారు పాల్గొంటున్నారు. ఈ సదస్సు 5 రోజులపాటు జరుగుతుంది. దీనిలో ఇంజనీరింగ్ పరిశ్రమలో మధ్య అభివృద్ధి సాధించిన సహకారం పెంపొందడం కేంద్ర పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. జంజాటీ అన్నారు. పిట్టూరు.

'రాష్ట్రంలోని ఉద్యోగినులకు శాసన పరమైన రక్షణ తక్కువ'

విజయవాడ, ఫిబ్రవరి 12: దేశంలో ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు ఇప్పటి వరకు శాసనపరంగా అమలుపరచబడిన చర్యలు చాలా తక్కువ అని ఆలిండియా ఉద్యోగినుల మహాసభ కన్వీనరు శ్రీమతి నిమలారణదివే ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ఉద్యోగినుల ప్రథమ సదస్సును ప్రారంభిస్తూ పై విధంగా అన్నారు. ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు అనుకూలంగా నిర్వహించిన కొన్ని నిబంధనలను ఉద్యోగులు పాటించ లేదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తున్న కంపెనీలలో కూడా ఇలాగే వున్నదని ఆమె చెప్పారు. 1975 లో శ్రీమతి గాంధి హయాంలో ఆమోదించిన సమానత్వం మహిళ కేంద్ర ప్రభుత్వం పటిష్టంగా అమలుపరచాలని ఆమె కోరారు. దేశంలోని పిల్లల్ల పరిశ్రమలలోను ఉద్యోగాలు చేస్తున్న ఆడవారు తమపిల్లలను పాఠశాలకు పంపించడానికి సౌకర్యం లభించడంలేదని, ప్రతి ఒక పారిశ్రామిక కేంద్రంలోను తొట్టెలను పనిచేసే మహిళలుదాను శిశుపోషణాయాలా కల్పించేందుకు కేంద్రప్రభుత్వం ఒకటోన్ని నేయాలని ఆమె కోరారు. సంఘ శిశుపోషణాలయాలు ఏర్పాటుచేయాలని ఆమె సూచించారు. తరువాత శ్రీమతి డి. సత్యవతి స్వాగతం చెప్పారు. శ్రీమతి డి. శారద సదస్సును అధ్యక్షత వహించారు. సి.ఐ.టి.యు. నాయకురాలు ఈ సదస్సును నిర్వహించారు. దాదాపు 200 మంది మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

పంచాయతీ సంస్థల ఎన్నిక వాయిదా కు వి జ ప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 11: పంచాయతీరాజ్ సంస్థలకు మునిసిపల్ ఎన్నికలను జూన్ లేదా జూలై మాసాలకు వాయిదా వేయాలని ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి జాతీయ విద్యార్థి యూనియన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ జలీల్ పాషా ఒక ప్రకటనలో కోరారు. దాదాపు 15 లక్షల మంది విద్యార్థులు రాయవలసిన పదో తరగతి పరీక్షలు సమీపించడంలో నిమగ్నులై ఉంటారని తమ పోటు పాల్గొనడం విద్యాభివృద్ధికి అడ్డుగా ఉన్నదని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర అంతటా 18 పండ్ల వారికి పోటు పాల్గొనడం ఇదే ప్రథమమని విద్యార్థులు తమ పోటు పాల్గొనడం విద్యాభివృద్ధికి కొరకు ఈ ఎన్నికలను వాయిదా వేయాలని శ్రీ పాషా అన్నారు.

మునిసిపల్ ఛైర్మన్‌ల ఎన్నికలో ద్వంద్వవిధానం: ఉమారెడ్డి విమర్శ

హైదరాబాదు, ఫిబ్రవరి 12 : లక్ష జనాభాలోపల పుర పాలక సంఘాల అధ్యక్షుల ఎన్నిక ప్రత్యక్షంగాను, లక్ష మించిన జనాభాగల పురపాలక సంఘాల అధ్యక్షుల ఎన్నిక పరోక్షంగానూ జరిపే వీర్నాటును ఆంధ్రప్రదేశ్ పురపాలకసంఘాల అధ్యక్షుల మండలి అధ్యక్షుడు శ్రీ పి. ఉమారెడ్డి విమర్శిస్తూ ఈ విధంగా వివక్షత చూపడం సమంజసంగా లేదన్నారు.

ఆయన ఒక ప్రకటన చేస్తూ రాజ్యాంగం 14వ అధికరణను అధిగమించడం కాగలదని కూడా అన్నారు. ప్రత్యక్ష ఎన్నిక జరుపడంలో ఈఉద్దేశం అభివృద్ధి పనుల లమలులో ఏలాంటి జంకులేకుండా అధ్యక్షుడు వ్యవహరించే వీలు కలుగ చేయడమన్నారు. అధ్యక్షుని విశ్వాస రాహిత్య తీర్మానం ద్వారా తొలగించేవీలు చేశారనీ, జనాభాతో సంబంధం లేకుండా ఈ విషయాన్ని అన్ని పుర పాలక సంఘాలకు వర్తింప జేయాలనీ కోరారు.

ఉద్యోగుల నియామకాల సంఘం, కొన్ని పురపాలక సంఘాలు కోరుకు వెళ్లగా వాటికి కోరు పూర్వ స్థాయిని పునరుద్ధరించిందనీ, ఈ పురపాలక సంఘాలకు ఎన్నికలు జరుగుతాయనీ పేర్కొన్నారు.

కాంట్రాక్టు సంఘం, అభివృద్ధి పథకాల పరిశీలన సంఘాలలో ఛైర్మన్లు, కమీషనర్ మరో కౌన్సిలరు ఉండేవారనీ, కానీ ఇటీవలి సవరణలవల్ల ఈసంఘంలో కౌన్సిలర్లు వీడుగురికిమించకుండా కనీసం ముగ్గురు ఉంటారనీ, ఈ సంఘాలలో సభ్యులు తక్కువ ఉండడం మంచిదనీ, అందుచేత సభ్యులను ముగ్గురికి తగ్గించాలనీ శ్రీ ఉమారెడ్డి కోరారు.

ఇళ్ళపన్ను చాలా హెచ్చుగా ఉన్నదనీ, అధికారులు తోచినట్లు విధిస్తున్నారనీ, ప్రజలలో ఆందోళన ఉన్నదంటూ ఆ ఇళ్ల స్థిరీకరణ పరిధియాను బట్టి పన్ను విధించడం బాగుంటుందని ఆయన సూచించారు. రిజిస్ట్రేషన్ శాఖనుంచి ఇళ్ళ విలువలను తెలిసికోవచ్చునన్నారు. పన్నుల విగవేతను నిరోధించాలని కూడా కోరారు.

బలహీన వర్గాలవారి ఇళ్లకు సంబంధించిన లేఅవుట్స్‌కు మార్టిడిఫీజు మినహాయించాలని కోరారు.

మేజర్ పంచాయితీలుగా మార్చబడిన పురపాలక సంఘాలలో ఛైర్మన్, కమీషనర్ మరో కౌన్సిలరు ఉండేవారనీ, కానీ ఇటీవలి సవరణలవల్ల ఈసంఘంలో కౌన్సిలర్లు వీడుగురికిమించకుండా కనీసం ముగ్గురు ఉంటారనీ, ఈ సంఘాలలో సభ్యులు తక్కువ ఉండడం మంచిదనీ, అందుచేత సభ్యులను ముగ్గురికి తగ్గించాలనీ శ్రీ ఉమారెడ్డి కోరారు.

ఇళ్ళపన్ను చాలా హెచ్చుగా ఉన్నదనీ, అధికారులు తోచినట్లు విధిస్తున్నారనీ, ప్రజలలో ఆందోళన ఉన్నదంటూ ఆ ఇళ్ల స్థిరీకరణ ఏరియాను బట్టి పన్ను విధించడం బాగుంటుందని ఆయన సూచించారు. రిజిస్ట్రేషన్ శాఖనుంచి ఇళ్ళ విలువలను తెలిసికోవచ్చునన్నారు. పన్నుల విగవేతను నిరోధించాలని కూడా కోరారు.

బలహీన వర్గాలవారి ఇళ్లకు సంబంధించిన లేఅవుట్స్‌కు మార్టిడిఫీజు మినహాయించాలని కోరారు.

ఇరాన్ నూతన ప్రధాని జీవిత విశేషాలు

పారిస్, ఫిబ్రవరి 12 : ఇరాన్ తాత్కాలిక ప్రధాని శ్రీ మెహదీ బజార్గన్, మత నాయకుడు శ్రీ అయతుల్లా ఖొమైనీ స్థాపించిన ఇస్లామిక్ రిపబ్లిక్‌కు నాయకత్వం వహించ నున్నారు.

శ్రీ బజార్గన్ వయసు 73 సంవత్సరాలు. పొట్టగా, బట తల, కత్తిరించిన తెల్లగడం, సీదా సాదాగా కనిపించే శ్రీ బజార్గన్‌కు అభ్యుదయ వాదిగా, ధార్మిక చింతన పరుడుగా ఎంతో పేరు ఉన్నది. టెహరాన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఉండేవారు. 1953 సంవత్సరంలో షాను వ్యతిరేకిస్తున్న నేషనల్ ఫ్రంట్‌లో చేరారు.

1969వ సంవత్సరంలో ఇరాన్ విమోచనా ఉద్యమాన్ని స్థాపించారు. ఇస్లాం ఒక ముఖ్యమైన రాజకీయ శక్తిగా ఆయన ఉద్యమం గుర్తించింది. ఎంతో మంది మేధావులు, ఈ ఉద్యమంలోకి ఆహ్వానించబడ్డారు. తర్వాత ఈ సంస్థ నిషేధింప బడ్డది. మతం, రాజకీయాలు, సైన్సుపై శ్రీ బజార్గన్ 100కు పైగా వ్యాసాలు రచించారు. విద్యుత్ పరికరాల వ్యాపారంపై ఆయన తన జీవనం కొనసాగిస్తున్నారు.

భుట్టోకు ఉరి తప్పదా?

ఇస్లామాబాదు, ఫిబ్రవరి 12: "భుట్టో దోషి. అతని కేసుకు రాజకీయాలకు సంబంధం లేదు." అని పాకిస్తాన్ అధ్యక్షులు మహమ్మదు జియా—ఉల్—హక్ వాదిస్తున్నారు.

భుట్టో జీవన్మరణ సమస్యపై తుది నిర్ణయం తీసుకునే హక్కు శ్రీ హక్‌కు ఉంది. భుట్టోకు క్షమాభిక్ష పెట్టమని కోరడానికి ప్రాచ్య పాశ్చాత్య దేశాలనుండి, అలాగే రాజ్యాలనుండి వచ్చిన లేఖలు విదేశాంగశాఖ సెక్రెటరీ జనరల్ టేబిల్‌పై పడి ఉన్నాయని, వాటి మొహం చూడ్డానికి ఆయనకు ఇష్టం లేదని విదేశాంగ శాఖ వర్గాలవారు తెలియజేస్తున్నారు.

అమెరికా, జర్మనీ, ఫ్రాన్సు ఇతర దేశాల రాయబారులు ఈ విషయమై శనివారం రాత్రి శ్రీ హక్‌ను అతి క్షణం కలుసుకున్నా ఏమీ ప్రయోజనం లేకపోయింది.

క్షమాభిక్ష పెట్టే హక్కు తనకు ఉన్నా పాకిస్తాను ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా ఏ నిర్ణయం తీసుకున్నా అది తరువాత ప్రజలు తన్ను నిందలించడానికి అవకాశం ఉంటుందని, తాను అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ హక్కును తాను దుర్వినియోగం చెయ్యలేదని శ్రీ తాక్ అన్నారు.

న్యాయ వ్యవహారాల మంత్రిత్వశాఖ అంచనాల ప్రకారం పాకిస్తానులో సాధారణ చట్టం క్రింద 500 నుండి 8 వందల వరకు నేరస్థులకు ఉరితీయడం జరుగుతోంది.

భుట్టో లాయర్లు నిరాశగానే ఉన్నారు. అయినా ఒక పై పునః పరిశీలనకు ఒక విజ్ఞప్తిని పంపుతామని భుట్టో లాయరు శ్రీ భక్తియార్ అన్నారు. కానీ దానివల్ల సుప్రీంకోరు ఉత్తర్వుపై ఏ ప్రభావం ఉండదని అన్నారు

భుట్టోకు ఇచ్చిన ఏడు రోజులు గడువు తీరి పోయిన తరువాత బుధవారంనాడు గానీ, గురువారంనాడు గానీ ఆయన్ను ఉరి తీయవచ్చునని శ్రీ భక్తియార్ భయపడుతున్నారు.

కొంతమంది ఇంకా దేశంలో మాకు మ్మడిగా భుట్టోకు అనుకూలంగా ఉద్యమం రావచ్చునని రహస్యంగా భావిస్తున్నారు. అయినా చాలా మంది ఆశలు వదలుకున్నారు.

భుట్టో అనుచరులను చాలా మంది జైల్లో పెట్టిన తరువాత దేశం అంతా ప్రశాంతంగానే ఉంది.

కుత్బుల్లాపూర్‌లో గ్రామీణ గృహనిర్మాణ పథకానికి ముఖ్యమంత్రి డా.ఎం.చెన్నారెడ్డి శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. ఇందులో మంత్రులు శ్రీ బాగారెడ్డిని, శ్రీ పద్మనాభరాజును చూడవచ్చు.

వాకాడు విద్యాసంస్థలపై ఆరోపణలు: కమిటీలో చర్చకు అంగీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 12: నెల్లూరు జిల్లాలోని వాకాడు విద్యా సంస్థలపై వచ్చిన ఆరోపణల గూర్చి విడిగా చర్చ జరపాలన్న ప్రతిపక్ష సభ్యుల కోర్కెకు నేడు శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ ముకసిర్ షా అంగీకరించారు.

శాసనమండలికి జనరాపారీ నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అడిగిన ప్రశ్నకు సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజా ఇచ్చిన సమాధానం ప్రతిపక్ష సభ్యులను సంతృప్తి పరచ లేదు.

వాకాడు విద్యా సంస్థలపై అనేక ఆరోపణలు ఉన్నాయనీ, వీటిని రెండు గంటల పాటు వివరంగా చర్చించి, చర్చలు ఫలప్రదమని అధ్యక్షుని కి తోచినచో, ఈ సంస్థలపై విచారణ జరిపేందుకు సభా సంఘాన్ని నియమించాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ కె. లోకయ్య ప్రభృతులు కోరారు.

ఈ విషయమై అరగంటసేపు చర్చకు అనుమతిస్తున్నామని శ్రీముకసిర్ షా అన్నారు ఆ సమయం చాలదని ప్రతిపక్ష సభ్యులు పేర్కొన్నారు.

వాకాడు విద్యా సంస్థల నమూదాయంపై వచ్చిన ఆరోపణల గూర్చి విచారణ జరిపిన ప్రత్యేకాధికారి ఇచ్చిన నివేదికపై తీసుకున్న చర్య భేమిటన్న శ్రీ యజ్ఞనారాయణ ప్రశ్నకు శ్రీ పద్మనాభరాజా లోగడ సబ్సిడీ పొందిన పాఠశాలలోని విద్యార్థులు అనాథ శరణాలయంలోకి చేర్చుకోబడ్డారా లేదా అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నెల్లూరు జిల్లా కలెక్టర్ నియామకాలపై విచారణ జరపాలనీ, నియమావళి ప్రకారం నియమిత కాలికంగా వాకాడు సంస్థలను తనిఖీ చేయ

వెళ్ళి పోరాడ చేయగా పోలీసులు బెత్తములతో కొట్టి భస్వాయి ప్రయోగించారనవసినివచ్చింది. టెలర్. టి. సి బస్సులను కూడా ఆందోళన కారులు పాడుచేశారు. నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన

(4 వ పేజీ చూడండి)

సంఘానికు హరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిపై చర్య తీసుకోవాలనీ, రు. 3430 మొత్తానికి లెక్కలు చూపడం యాజమాన్యం బాధ్యతనీ, ఈ మొత్తాన్ని సంఘానికి ఇచ్చేగ్రాంట్ల నుండి రాబట్టుకోవాలని ఉత్తర్వులు జారీ చేయబడ్డాయన్నారు.

హాస్టళ్లలో ఉండని విద్యార్థులకు ఉపకార వేతనాలు డ్రా చేయుటకు సంబంధించి అవకతవకలు జరపడం, ప్రయోజనం పొందే వారి దొంగ సంతకాలు చేయడం, ఆ పైకం దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు బాధ్యులైన వారిని నిర్బంధించేందుకు సమగ్రమైన దర్యాప్తు జరిపి, ఆ పైకం వారినుండి తిరిగి వసూలు చేయడానికి చర్య తీసుకోవాలని ఉత్తర్వు చేసినట్లు మంత్రి చెప్పారు.

దోపిడీ చేసింది ఒకరైతే చర్య మరొకరిపై తీసుకొన్నారనీ, ఇందులకి కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోందనీ, ప్రభుత్వ ప్రత్యేకాధికారి ఇచ్చిన నివేదికను మొత్తం చదవాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. లోకయ్య కోరారు.

రెండు లక్షల 7 వేల రూపాయలు దుర్వినియోగం జరిగిందనీ, రు. 3400 లకు మాత్రమే యాజమాన్యానికి బాధ్యత ఉన్నదనీ, మిగతా సొమ్ము దుర్వినియోగానికి ఎవరు బాధ్యులు అనేది పరిశీలించేందుకు ఒకసంఘాన్నినియమిస్తున్నామనిమంత్రిచెప్పారు

ఈ దశలో అనేక మంది ప్రతిపక్ష సభ్యులు లేచి మంత్రి సమాధానానికి అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఈ విషయమై కుణ్ణంగా దర్యాప్తు జరిపేందుకు సభా సంఘాన్ని నియమించాలని కోరారు.

ప్రత్యేకాధికారి నివేదికను సభలో ఉందాలని శ్రీ కె. కేశవరావు (ఇం. కాం.) కోరారు.

అకౌంటెంట్ జనరల్ సిఫార్సు లేమిటని శ్రీ లోండా నారపరెడ్డి (కాం) ప్రశ్నించారు. శ్రీ ఎం.జి. మాణిక్యరావు (జి. డి. ఎస్.) యాజమాన్యం మీద తీవ్ర ఆరోపణలు ఉన్నాయనీ, అసలు నేరస్థులను రక్షించడానికి ప్రయత్నం జరుగుతోందనీ, ఆ నేరస్థులను శిక్షించాలని పట్టు పట్టారు.

ఎవరిని రక్షించాలని ప్రభుత్వానికి లేదని మంత్రి పేర్కొన్నారు.

ఈ విద్యా సంస్థలపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయనీ, వాటి విచారణకు సభా సంఘాన్ని వెయ్యాలనీ, లేదా రెండు గంటలు చర్చ జరపాలని అప్పుడే నిజానిజాలు తెలుస్తాయని శ్రీ లోకయ్య అన్నారు.

యాజమాన్యం నుండి రు. 3,400 వసూలు చేయాలని నిర్ణయించడమైనదని మంత్రి చెప్పారు. మూడు నెలల్లో నివేదిక సంపవలసిందిగా కలెక్టర్‌ను ఆదేశించామని మంత్రి చెప్పారు.

ఆకౌంటెంట్ జనరల్ ఆడిట్ నివేదిక ఇవ్వాలనీ, ఏ ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా ఎంతెంత సొమ్ము ఆ సంస్థలకు చెల్లించారని శ్రీ వి. రామారావు ప్రశ్నించారు. ఈ విషయమై చర్చ జరగాలని ఆయన కోరారు.

ఈ విద్యా సంస్థలకు అసలు కథా నాయకులు ఎవరో పేరు చెప్పమని శ్రీ డి. శివరామరాజు ప్రశ్నించారు.

గతంలో పాలక వర్గానికి శ్రీ బాలకృష్ణారెడ్డి అధ్యక్షులనీ, శ్రీ జనార్దనరెడ్డి కార్యదర్శి అని మంత్రి సమాధాన మిచ్చారు. శ్రీ జనార్దనరెడ్డి మంత్రి అయిన తరువాత దానికీ, వారికి సంబంధం లేదని శ్రీ పద్మనాభరాజా అన్నారు.

దీనిలో చాలా కుంభకోణం ఉందనీ, అసలు విషయాలు బయటకు రావాలి గనుక రెండు గంటలు చర్చ జరగాలనీ, ప్రజల సొమ్ము లక్షలకు లక్షలు ఇలా దుర్వినియోగం అవుతోందనీ, గనుక చర్చలు ఫలప్రదమైనా మాకు అవసరమని తోస్తే విచారణకు అంగీకరించమని శ్రీ లోకయ్య ఉపాధ్యక్షుని కోరారు.

పనిచేయని బుల్‌డోజర్లు: ఉన్నతాధికారిచే దర్యాప్తు

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాదు, ఫిబ్రవరి 12: 1967లో యుగోస్లేవియా నుంచి బుల్ డోజర్లను నొప్పించిన వ్యవహారంలో ఏవైనా ఆశక తవకలు ఉన్నాయా అనే విషయంపై ఉన్నతాధికారి చేత దర్యాప్తు జరిపించి, అలా ఉంటే అందుకు బాధ్యులైన వారిపై చర్య తీసుకుంటామని వ్యవసాయమంత్రి శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు సోమవారం ఉదయం శాసన సభలో హామీ ఇచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కామ వెంకట కృష్ణారెడ్డి ప్రశ్నకు, అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ బుల్ డోజర్లను వ్యవసాయ పరిశ్రమల సంస్థ ద్వారా విక్రయించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని మంత్రి చెప్పారు.

ఈ యంత్రాల కొనుగోలుకు రు.44.22 లక్షలు ఖర్చు అయినదని, 1967 మే2వ వారంలో అందిన వాటిని 1969 జూన్ 30 వరకూ మాత్రమే ఉపయోగించారని మంత్రి చెప్పారు.

ఇవి పని చేసిన కాలంలో రు. 5 లక్షలకు పైగా ఆదాయం వచ్చిందని, అదిగాక వీటిని సరఫరా చేసినవారికి ఇవ్వవలసిన మొత్తములో రు. 2.81 లక్షలు తగ్గించడం జరిగిందని మంత్రి చెప్పారు. కొన్ని విడి భాగాలు లేనందువల్ల వీటిని ఉపయోగించకుండా అట్టిపెట్టడం జరిగిందన్నారు.

లోప భూయిష్ఠమైన ఇటువంటి యంత్రాలను కొనడానికి బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలని పలువురు సభ్యులు సూచించగా ఆవిధంగా చర్య తీసుకోవడానికి అభ్యంతరం లేదని మంత్రి అన్నారు.

కొత్త బుల్‌డోజర్ల బదులు పాతబుల్ డోజర్లను కొన్నారని ఏవైనా ఫిర్యాదులు ఆందాయా అని ప్రశ్నించగా అటువంటి వేవీ అందలేదన్నారు

హోటళ్లలో భోజనం ధర నిర్ణయం ఉత్తర్వు పైస్టే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 12 : హోటళ్ళలో భోజనం ధర నిర్ణయిస్తూ ప్రభుత్వము చేసిన ఉత్తర్వు అమలు విషయంలో గల కష్టనష్టాలను వివరిస్తూ హోటల్ యజమానులు ఒక అభ్యర్థనను పేశారని, ఈ అభ్యర్థన పరిశీలన జరిగే వరకూ ఉత్తర్వు అమలు నిలుపు దల చేయించ వలసిందిగా ప్రభుత్వం ఆదేశించిందని పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ఆగిసం వీరప్ప సోమవారం ఉదయం శాసన సభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ, 500 గ్రాముల అన్నంతోగాక, సాంబారు, రసం, పెరుగు, కూరగాయలతో ప్లేటు భోజనం ధరను ఇంట నగరాలకు సంబంధించి రు. 1.90గా ప్రభుత్వం నిర్ణయించిందని, జిల్లాలలో ధరలను నిర్ణయించే అధికారం కలెక్టర్లకు ఇవ్వబడిందని మంత్రి చెప్పారు.

ఈ ఉత్తర్వును పుల్లంపించి సందుకు 39 హోటళ్ళపై కేసులు పెట డం జరిగిందని చెప్పారు.

అయితే ఇందులో గల సాధక బాధకాలపై హోటల్ యజమానులు ఇచ్చిన మహజరు పరిశీలనలో వున్నదనీ, ఈ ఉత్తర్వు అమలును తాత్కాలికంగా నిలుపుదల చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించి నట్లు ఆయన చెప్పారు.

హోటల్ యజమానుల మహజరు ప్రతులు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతులు కావాలని పట్టు బట్టడంతో ఈదశలో ప్రశ్న వాయిదా పడింది.

శాంతి భద్రతలు నెలకొన్న మీదట మదనపల్లి సంఘటనలపై పరిశీలన: ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాదు, ఫిబ్రవరి 12 : మదనపల్లిలో శాంతిభద్రతల పరిస్థితి చక్కబడిన అనంతరం అక్కడ జరిగిన సంఘటనల గురించి ప్రభుత్వం పరిశీలన జరపగలదని ముఖ్యమంత్రి డా. వై. చెన్నారెడ్డి సోమవారం ఉదయం శాసన సభకు హామీ ఇచ్చారు.

ఈ విషయంపై సభలో గంటకుపైగా గందరగోళం జరిగింది.

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం 329 వ నిబంధన క్రింద శ్రీయుతులు జి. అచ్చన్న ఎస్. జైపాల్ రెడ్డి డా. శివరామకృష్ణారావు ఎస్. ఎరసింహారెడ్డి ఎం. వెంకయ్యనాయుడు (జ) ఎం. వోంకార్ (పి. పి. ఎం.) పూల సుబ్బయ్య (సి. పి. ఐ.) వడ్డే రంగారావు మదనపల్లి సంఘటనల గురించి ప్రస్తావించారు.

ఈ సంఘటనల గురించి న్యాయవిచారణ జరిపించాలని అన్ని ప్రతిపక్షాలు కోరాయి. గానీ ముఖ్యమంత్రి ఆ కోరికను త్రోసిపుచ్చారు.

మొదట కొంతసేపు అసలీ సంఘటనలకు సంబంధించి నేరారోపణ పత్రాలు ధాఖలైన కేసు కోరు ముందున్నందున సభలో చర్యజరుపవచ్చునా అనే విషయంపై కొంత సేపు తర్జన భర్జన జరిగింది.

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ ఎస్.జైపాల్ రెడ్డి మాట్లాడటం మొదలు పెట గానే శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి ఈ విషయం కోరు ముందున్నందున దీని గురించి చర్చించడం సబ్‌జుడిస్ అవుతుందా అనే ధర్మ సందేహాన్ని వ్యక్తం చేశారు.

కేసులు కోర్టులోవున్న కేసుగురించి గాక మదనపల్లిలో జరిగిన అనేక సంఘటనలను గురించి తాను ప్రస్తావించ నున్నానని ఇది సబ్ జుడిస్ కాబోదని శ్రీ జైపాల్ రెడ్డి వాదించారు.

శాసన సభకు సార్వభౌమాధికారం వున్నదని, కేసును తప్పుత్రోవ పట్టించ కుండా ఈ సంఘటన గురించి చర్చించ వచ్చునని శ్రీ ఇ. అయ్యపు రెడ్డి, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.

తరువాత సభావతి దివి కొండయ్య చౌదరి ఇంతకు ముందు లోక్‌సభలో అవ్వబడిన రూలింగ్‌ను వుదహరిస్తూ ఈ విషయం ప్రస్తావనకు అనుమతి నిచ్చారు.

ఈ సంఘటనలపై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తూ ఇలా చెప్పారు:

1978 డిసెంబరు 20 వ తేదీన 150 మంది కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు బి. టి. కళాశాల వద్దకు వెళ్ళి శ్రీమతి గాంధీపై లోక్‌సభ తీసుకున్న చర్యపట్ల నిరసనగా విద్యార్థులను వెలుపలికి రమ్మన్నారు. వారు నిరాకరించారు. ఆ తరువాత కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు కళాశాల ఆవరణలోకి వెళ్ళగా విద్యార్థులు వారి చేతులలోంచి జెండాలు లాక్కున్నారు. దానితో ఇరు వర్గాల మధ్య ఘర్షణ, ఒకరిపై ఒకరు రాళ్ళు రువ్వుకోవడం జరిగింది. ఇందులో ఐదు గురు విద్యార్థులు గాయపడ్డారు. పోలీసులు వచ్చి ఇరువర్గాల వారిపైనా కేసులు పెట్టారు.

కళాశాలలో క్లాసులు మధ్యాహ్నం తిరిగి ప్రారంభమైనాయి. అయితే విద్యార్థులు గుంపులలో సంప్రదించి, వాటి పరిష్కార మార్గాలు కనుగొనటం, ఇదే సమయంలో ఆసియాలో ఇరుగు పొరుగునఉన్న ఈ రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు పరచే వాతావరణాన్ని సృష్టించటం తమ ధ్యేయమని శ్రీ వాజపేయీ [illegible]

జమ్మికుంటలోని ఆదర్శ కళాశాల దుస్థితి

జమ్మికుంట్ల, ఫిబ్రవరి 11 "కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా జమ్మికుంట ఆదర్శ కళాశాలను స్థాపించి 13 సంవత్సరాలు దాటినా ఇంకా స్థిరత్వం లేదు. స్థాపించిన నాటి నుండీ ఏళ్ళు తరబడి జీతాలు లేని కళాశాలనీబ్బంది ఇదివరకు మూడుసార్లు సమ్మె చేశారు. శ్రీ వెంగళరావుగారి ప్రభుత్వం కళాశాలను ప్రభుత్వ పరం చేసేటి. వో. ఇచ్చినా మేనేజిమెంటు ప్రెసిడెంట్ శ్రీ కె. వి. నారాయణ రెడ్డి తమ పలుకుబడి ఉపయోగించి అది అమలు జరుగకుండా చూస్తున్నారు. దాదాపు 50 గ్రామాల్లోని వెనుకబడ్డ పేద విద్యార్థులకు విద్యాప్రకాశాలు కలిగించే గ్రామీణ ప్రాంతపు విద్యాలయం అటు నామమాత్రంగానే ఉన్న మేనేజిమెంటూ ఇటు ప్రభుత్వమూ పట్టించుకోవడంవల్ల ఇది మూతపడే ప్రమాద స్థితిలో చేరుపుంది. ఆమరణ నిరాహార దీక్షలో సిబ్బంది మూడు సార్లు సమ్మె చేసినా ఉన్నత విద్యాశాఖాధికారులు మూడు సార్లు ఎంక్వయిరీలు జరిపినా కళాశాల పరిస్థితి యథా తథంగా ఉంది. భవిష్యత్తులో తమకీ విద్యాసంకాశాలు ఉండవేమో అన్న భయం అటు విద్యార్థుల్లోనూ వారి తల్లి తండ్రుల్లోనూ ప్రబలంమై పోతుంది. అందువలన తమ విషయాన్ని ప్రభుత్వం ఇంకా కొనసాగనీయవలదని ఫిబ్రవరి 12వ తేదీరోజున ఈ సమస్య పరిష్కారము కాకపోతే ప్రెస్ కాన్ఫరెన్స్ ముందు సమ్మె చేయడానికి ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి మా విద్యార్థి సంఘం నిర్ణయించిందని విద్యార్థి సంఘం అధ్యక్షతను ఫజూరహిమాన్‌ఖాన్ ప్రధాన కార్యదర్శి ఎం. సి. రెడ్డి ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శి ప్రభృతులు ఒక ప్రకటన చేశారు.

యాదవ్ ఎత్తులపై గవర్నరుకు అసమ్మతి వర్గం విజ్ఞప్తి

లక్నో, ఫిబ్రవరి 12: ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రాం నరేష్ యాదవ్ సాగిస్తున్న ఎత్తుగడలకు భంగం చేయవద్దని రాష్ట్ర గవర్నర్ శ్రీ జి. డి. తపసేను జనతా పార్టీ అసమ్మతి వర్గీయుల ప్రతినిధివర్గం కోరింది.

20 మంది అసమ్మతి వర్గీయులు ఆదివారమునాడు గవర్నర్‌ను కలుసుకున్నారు.

శ్రీ యాదవ్ అధికారాన్ని దుర్వినియోగ పరుస్తున్నారని శాసన సభ్యులను తన వైపు తిప్పుకోడానికి అనేక రకాల హామీలు ఇస్తున్నారని వీరు ఆరోపించారు. ఫిబ్రవరి 15 లోపల శ్రీ యాదవ్ సంపూర్ణమైన నియామకాలు ఏమీ చేయవద్దని కూడా వీరు గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

గవర్నర్‌ను కలుసుకున్న వారిలో శ్రీయుతులు సత్యప్రకాశ్ హరిమీలు పద్మాకర్ రిపుంజయ్ సింగ్ రాజేంద్ర కుమార్ గుప్తా ప్రభృతులు వున్నారు.

చెన్నారెడ్డి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

"ఆ రోజు భీమవరంలోని డి. ఎస్. ఆఫీసు కళాశాల ఆవరణలో బహిరంగసభ జరిగింది. కొంత మంది విద్యార్థులు ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించదలిచారు. కళాశాల పాలక వర్గం సభ్యులు ఒకరు ఆ వినతి పత్రం తీసివేసుకోవడం వల్ల, విద్యార్థులు ఉద్రిక్తులై నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి ప్రసంగం ప్రారంభించిన విద్యార్థులు శాంత పడ్డారు. విద్యార్థులపై లాఠీ ఛార్జి జరుగ లేదు. భీమవరంలో అరెసులు ఏమీ జరుగ లేదు.

"పెంట పాడులో గోయెంకా కళాశాలకు చెందిన 500 మంది విద్యార్థులు విద్యార్థి సంఘం అధ్యక్షుడు, ఎన్. నాగేశ్వరరావు నాయకత్వాన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు నెలకొల్పిన కొన్ని స్వాగత తోరణాలు పాడు చేయడానికి గుమి గూడారు. ఈ సందర్భంగా తాడేపల్లి గూడెం పోలీసులు కేసు నమోదు చేసి 17 మందిని అరెసు చేశారు.

"తాడేపల్లిగూడెంలో విద్యార్థి సమాఖ్య సభ్యుడు నిజాంధ్ర విలేఖరి డి. సోమసుందరం, జనతా పార్టీకి చెందిన మెండు నరసింహారావు, పి. అబ్బిరాజు, డి. నిరాటరాజు ఎన్. శ్రీపతి నాయకత్వాన 100 మంది సి. పి. ఐ. జనతా కార్యకర్తలు, విద్యార్థి సమాఖ్యకు చెందిన విద్యార్థులు, తాడేపల్లి గూడెం బహిరంగసభకు వెడు తున్న కాంగ్రెస్ (ఐ) సానుభూతిపరులను, మద తు దారులను అటకాయించడంలో, రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా 22 మందిని పోలీసులు అరెసు చేశారు. కేసు నమోదు చేయబడింది" అని ముఖ్యమంత్రి వివరించారు.

అరెసు చేసిన వారిని తర్వాత బెయిల్‌పై విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి తెల్పారు. శ్రీ పత్తి కేవయ్యను అరెసు చేయలేదని ముఖ్యమంత్రి అన్నారు.

అంతకు ముందు శ్రీ వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పసీపూర్తి సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లాలో అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. ప్రజా ధనం దుర్వినియోగానికి నిరసనగా ప్రదలు ప్రదర్శనలు చేసే స్వేచ్ఛ లేదా అని ఆయన ప్రశ్నించారు. తాడేపల్లి గూడెం, భీమవరంలో విద్యార్థులపై లాఠీ ఛార్జి చేయడం శోచనీయమని శ్రీ వెంకయ్య నాయుడు అన్నారు.

శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూ) అతి సర్వత్రా విసర్జించాలని అన్నారు. పసీపూర్తి ఉత్సవాలు ప్రజాస్వామ్య పద్ధతి కాదని ఆయన అన్నారు.

శ్రీ వెంకయ్య నాయుడు ప్రసంగానికి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కాంగ్రెస్(ఐ) సభ్యులు శ్రీయుతులు జి. రామచంద్రరాజు, కె. రామకృష్ణం రాజు, కె. విజయనరసింహరాజు, ఎం. ఎ. అజీజు ప్రభృతులు అడ్డుపడ్డారు.

పసీపూర్తి ఉత్సవాలను చర్చనీయాంశం చేయవచ్చునా అని తొలుత కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ కె. వెంకట్రామయ్య లేవనెత్తిన ధర్మ సందేహాన్ని సభాపతి త్రోసివేశారు.

ముఖ్యమంత్రి ఇదే ప్రకటనను శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయానంతరం చేశారు.

పోలీసులు జరిపిన లాఠీ ఛార్జిలో 22 నుండి 25 మంది విద్యార్థులు గాయపడి, ఆసుపత్రిలో చేరినట్లు తమకు సమాచారం అందినదని శ్రీ ఎం. జి. మాణిక్యరావు అన్నారు

ఆసుపత్రిలో వివరూ చేరలేదని ముఖ్యమంత్రి అన్నారు.

పోలీసులు చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తారని శ్రీ ఎం. మాదిరావు (జ) పేర్కొన్నారు.

హైదరాబాదు టి.వి

13-2-79 మంగళవారం

సాయం. 6గం.లకు శ్రీరఘుకులమందు నృత్యం కుమారి జలజా జిసంబంధర్, కురువులు, లఘు పరిశ్రమలు పరోపకినాయుడు శత జయంతి.

సూడాన్, ఎమెన్‌కు యుద్ధ విమానాలు

దహరాను, ఫిబ్రవరి 12 : సూడాను, ఉత్

గంటల పంచాంగం

1979 ఫిబ్రవరి 18 మంగళవారం
శ్రీ శార్వరి సంవత్సర సం. మాఘ బహుళ పాడ్యమి క. 10—44, ముహూ క. 12—45, వర్జ్యం రా. 9—42 ల 11—30 వ.
1979 ఫిబ్రవరి 14 బుధవారం బహుళ విదియ క్షణం 1—10, తె. క. క. 3—36 వర్జ్యం రా. 11—35 ల 1—21 వ.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1968 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియమిది తన మనంబునకున్ బ
రులకు నది సేయకుటకి
పరమాయువుగా నరయ ధర్మపథము కిల్దున్,
(సంస్కృత సూక్తి)

శిరోనామా: ఆంధ్రపత్రిక, బహుళ సాయంకాల మంగళవారం

ఇరాన్‌లో తీరుతెన్నులు

ఇరాన్‌లో సైన్యం హఠాత్తుగా శ్రీ బక్తియార్‌కి మద్దతు ఇవ్వటం మానుకుందని తాజా వార్తలని బట్టి ఊహించాలి. ఆయన ఆత్మహత్యచేసుకున్నాడన్న పుకారులు కూడా వచ్చాయి. ఇవి నిజం కావని ఆశించాలి. అయతుల్లా ఖొమేని తాము దేశం సమస్యలకి శాంతియుతమైన పరిష్కారం కావాలని అంటున్నారు. కాని ప్రస్తుతపు ప్రభుత్వం అన్యాయాలు చేస్తోందని అంటున్నారు. శుక్రవారం సాయింత్రం, శనివారం ఉదయానికి టెహరాన్‌లో మాత్రమే రెండు వందలమందికి పైగా మరణించినట్లు రేడియో టెహరాన్ ప్రకటించింది. అసలు అంకెలు, దేశం అంతటికీ కలిపి ఎంత ఉంటాయో చెప్పటం కష్టం. సైన్యం, ప్రజల అభిమతాన్ని బలపరస్తుందని రేడియో ప్రకటన ఒకటి వివరించింది. సైన్యంలో చీలికలు అన్నవి లేకుండా వుండవు. మాజీ పాలకుడు షా చీలికలు తీసుకు రావటానికి ప్రయత్నించకుండా ఉండడని అనిపిస్తుంది. ఇరాన్ పాలకులు కొంతకాలంగా చుట్టు ప్రక్కల అరబ్బు దేశాలని తక్కువగా చూచే ధోరణి ప్రదర్శిస్తూ వచ్చారు. సైనిక ఒప్పందాల ద్వారా కొన్ని సంవత్సరాలు రష్యాకి వ్యతిరేకంగా ఉన్నారు కాని ఇటీవల కాలంలో రష్యా, ఇరానీల మధ్య స్నేహభావం పర్ణింప తగినవే కొనసాగుతున్నట్లు తోస్తుంది. అయతుల్లా ఖొమేనీ వర్గంతో కూడా సోవియట్ యూనియన్ స్నేహంగా ఉండటానికి ప్రయత్నించవచ్చు. ఈ రకం విధానం రష్యాకి కొత్త వీమీ కాదు. అయితే, అయతుల్లా ఖొమేని వంటి వ్యక్తి ఇరాన్‌లోని కల్లోల పరిస్థితులని అదుపులో ఉంచగలడా అన్న సందేహం మాత్రం కలుగక మానదు. పాకిస్థాన్‌లో దొంగ తనానికి చెయ్యి కొట్టి వేయటల, వ్యభిచారానికి రాళ్లతో కొట్టి చంపటం వంటి దండనలకి వీళ్లు కలుగుతున్నాయి. ఈ పరిణామం ఏ విధంగా చూచినా గర్హింపదగినది.

భారతదేశంలో లౌకిక వాదులుగా పేరుపొందినవారు చాల మంది వీటిని స్పష్టంగా ఖండించకపోవటం శోచనీయం. ఇటు వంటివారు పాకిస్థాన్‌లోనే కాదు సౌదీ అరేబియా వంటి దేశాలలో పట్టించుకొనడంలేదని భావించకతప్పదు.) అయతుల్లా ఖొమేని తమది ఇస్లామ్ ప్రాతిపదికి మీద నడిచే ప్రజారాజ్యం కాగలదని అంటున్నారు. అధునిక ధోరణులుగా పిలువబడే వాటికి, ఉయన వంటివారి ధోరణులకి కుదరటం కష్టం కావచ్చు. ప్రపంచంలో తొక్కిన మతాలలో సంస్కరణలు కొంత కాలంగా వస్తూనే ఉన్నాయి. (ఇటీవల ప్రయాగలో జరిగిన ఒక మత సమ్మేళనంలో హైందవ సమాజం యొక్క సంస్కరణకి ప్రాధాన్యం ఇవ్వాలన్న సూచనలు స్పష్టంగా వెలువడ్డాయి.) సౌదీ అరేబియా, లిబియా, ఇరాన్, పాకిస్తాన్ మొదలైన కొన్ని దేశాలలో అక్కడి సమాజాలకి అనుగుణంగా ఉండే మార్పులని గురించి బహిరంగంగా చర్చ జరుగుతోందని అనటానికి ఆధారాలు కనిపించవు. కనిపించకపోగా నేడు అమానుషంగా, అనాగరికంగా కనిపించే పద్ధతులకి బానిసలు ఇవ్వబడుతోంది. ఆడవారికి ముసుగు ఉండితీరాలనటం, దండనగా దేహాంగాలని తొలగించటం, వాడుకలో ఉన్న కాలెండరుని బలవంతంగా మార్చటం, వసతులు—విదేశీయులు—సేరస్థులకు ఓటు హక్కు ఉండరాదని రాజ్యాంగాన్ని కోరటం—ఇదంతా మంచి మార్పులుగా, చాలా మందికి తోచవు. పరిస్థితులు ఇంత నిరాశాజనకంగా ఉంటే అయతుల్లా ఖొమేని, ఆయన అనుచరులు కొందరు "లోపలినుంచేమార్పులు తీసుకువచ్చే" పద్ధతులని అవలంభించినా అవలంబించవచ్చు. మతాల చరిత్రలో ఇది కొత్త ఏమీ కాదు. ఏది ఏమైనప్పటికీ ఇరాన్‌లో కల్లోలం క్రమంగా తగ్గి ఆ దేశం కూడా భారత దేశం వంటి దేశాలవలె ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థని పెంపొందించుకోవగలదని ఆశించాలి.

కృష్ణానదీ జలాల మళ్లింపు సమస్య

ఇటీవల మనిషి కృష్ణానదీ జలాల మళ్లింపు విషయాన్ని గూర్చి వార్తాపత్రికల ద్వారా కాకా వల్యాణములు వివియున్నాము. ఈ విషయము ఆంధ్ర ప్రజానీకానికి ముఖ్యముగా రాయలసీమ ప్రజలకు తీవ్ర భయాందోళనలు కలుగిస్తోందనుటలో అతిశయోక్తి లేదు. రాష్ట్ర శాసనసభ సందర్భములో ప్రముఖులు తదితరులు అనేకమంది పాల్గొంటే వివిధ వ్యక్తవరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కూడా స్పష్టంగాను యథార్థ వీయంగాను లేదు. ఆంధ్రప్రజలలో అనేక అపోహలు, సందేహాలకు దారి తీస్తోంది.

ఈ సందర్భంలో ఇంకా సమస్య యొక్క పుట్టు పూర్వోత్తరాలు, పూర్వాపరాలు తెలుసుకోవలసిన అవసరము ఎంతైనా వున్నది. ఆంధ్రప్రదేశ్ విడుదల రాష్ట్రంగా ప్రసిద్ధికెక్కింది. అయితే పైన భూసంపదలతోను, నీటి వనరులతోను విలసిల్లుతున్న రాష్ట్ర మిది. రాష్ట్రంలోని భూసంపదను పూర్తిగా వినియోగించుకోవాలంటే నీటివనరులని అభివృద్ధి పరచుకోవడమనేది నిర్వివాదాంశము. దేశంలోని పెద్ద అంతర్రాష్ట్ర నదులలో గోదావరి కృష్ణానదులు చేరియున్నాయి. ఈ రెండు నదులూ వాటి ఉపనదులు రాష్ట్ర మధ్యస్థంగా ప్రవహిస్తున్నాయి. నిజానికి భారతదేశ వ్యవసాయార్థిక వ్యవస్థలో కృష్ణా, గోదావరి నదీలోయలకు ప్రధాన స్థానమున్నది. స్వర్గీయ శ్రీ సాంబ్రాయ రామమూర్తిగా లోకప్రియుడు ఈ విధంగా అన్నారు. "మన దేశంలో ఆహార సమస్య ఒక విధంగా దక్షిణభారతదేశానికి సంబంధించినది. కృష్ణా గోదావరి నదీ లోయల అభివృద్ధి ఒక్కటే దీని పరిష్కార మార్గము." కాని ఆంధ్రుల దురదృష్ట వశాత్తు ఆదినుంచి యీ రెండు నదీలోయల అభివృద్ధి విషయములో కాకులను కొట్టి గద్దలకు వేయటం అలవాటుగా తోస్తోంది.

గోదావరి నది దేశంలోని రెండవ పెద్దనది. దక్షిణభారతదేశంలో దీనిని మించిన నది లేదు. లంకాపతి లోని నీరు సిలోనుకి ఆరు లేక ఏడు వందలు మాత్రమే నిరియోగించబడి మిగతా 98 లేక 94 వంతులు వృథాగా సముద్రము పాలవుతున్నది. ఆంధ్రులు అవిభక్త రాష్ట్ర లో వున్నప్పటినుంచీ యీ నదీజలాల వినియోగ విషయమై అనేక పథకాలు ప్రతిపాదింపబడ్డాయి. వాటిలో రామపాదసాగర్ ప్రాజెక్టు ముఖ్యమైనది. యీ ప్రాజెక్టు విషయాన్ని అప్పటి ప్రధాన మంత్రి అయిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు శ్రీ సింగిరాజుమూర్తి తెలియచేసినప్పుడు ఆయన ముగ్ధుడై పోయాడు. కాని అప్పటి మద్రాసుప్రభుత్వము యీ ప్రాజెక్టు అమలుపరచకుండా అనేక అవరోధాలు కల్పించి మనకు దక్కకుండా చేసింది ఇప్పటికీ గోదావరి మీద పోవలసిందే. ప్రాజెక్టు కట్ట గలిగినదే.

ఇక కృష్ణానది పడమటి కనుమలలో పుట్టి తూర్పు పరియాలయిందట్టు సుమారు 80వేల చదరపు మైళ్ల విస్తీర్ణములోని నీటిని తనలో కలుపుకుంటూ ప్రవహిస్తున్నది. యీ నది మహారాష్ట్ర కర్ణాటక ఆంధ్రప్రదేశ్‌లలో వ్యవసాయాభివృద్ధికి వినియోగపడుతోంది. ఈ నదిలో సారీనా 1715 టి. యమ్. సి.ల నీరు ప్రవహిస్తున్నదని అంచనా. అయితే అందులో నీరు సీటికి పది వంతులు మాత్రమే వినియోగింపబడి మిగతా 90 వంతులు వృథాగా సముద్రము పాలవుతున్నది. యీ నదీజలాల వినియోగం విషయమై కూడా అనేకపథకాలు ప్రతిపాదింపబడ్డాయి. యీనాడు సగర్వంగా చెప్పుకుంటున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు నమకలో సిద్ధించింది. ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోవలసి వస్తుంది. అన్నివిధాల కృష్ణా నది మీద నందికొండ ప్రాజెక్టు నిర్మించడం మంచిదని ఖోస్లా కమిటీ చేసిన సిఫార్సుపై త్రోసివుచ్చి యీ నదీజలాలను కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు ద్వారా మళ్లించుకు తరలించుకుపోవాలని ఆంధ్రప్రదేశ్‌లోని ఎండబెట్ట తానికి అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వము పన్నిన కుట్రలు భగ్నం చేయడానికి ఆంధ్ర ప్రజలు అన్ని కష్టాలు పడవలసి వచ్చింది. చివరకు ప్రజా ఉద్యమము కారణంగానే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నమకకు సిద్ధించింది. నీటి నిలువల యొక్క పోషణ శ్రద్ధతోటి యీ ప్రాజెక్టు మీద క్రమేణ గేట్లను నిర్మించడానికి ఇదివరకటి రాష్ట్ర ప్రభుత్వము చేసిన యత్నానికి మహారాష్ట్ర కర్ణాటక ప్రభుత్వాలు చెప్పిన అభ్యంతరము మనకందరకు తెలిసిన విషయమే.

శుద్ధి నిష్పక్షపాతి స్నేహంత్యాగంతరమ. ఆంధ్రరాష్ట్ర నదీజలాల శేటాయింపుకి క్రమ బద్ధంగా తతుపారయింది. 1951 సం.లో ప్రణాళిక సంఘం అప్పటి మద్రాసు, హైదరాబాదు రాష్ట్రాల మధ్య ఒక ఒప్పందము కుదిర్చి కృష్ణానదిలో జరపవలసిన 1715 టి. యమ్. సి.ల జలాలను యీ రాష్ట్రాల అవసరాల దృష్ట్యా తగురీతిన కేటాయించింది. ఈ ఒప్పందముమీద ఈ రాష్ట్రాలన్నీ సంతకాలు చేశాయి. 1956 సం.లో జరిగిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తర్వాత యీ ఒప్పందంలో కొన్ని మార్పులు చేయవలసి వచ్చింది. యీ మార్పుల వలన 1960 వ సం.లో మహారాష్ట్రకు 286 టి. యమ్. సి.లు మైసూరుకు 478 టి. యమ్. సి.లు ఆంధ్రప్రదేశ్‌కు 983 టి. యమ్. సి.లు కేటాయింపబడ్డాయి. యీ ఒప్పందము 1976వ సం.ము వరకు అమలులో వుంటుందని కూడా చెప్పబడింది.

(ఇంకావుంది)

- టి. హనుమంతరావు.

ప్రాచీన సాహిత్యంలో పొట్టి వంగడాలు

వివిధములగు విత్తనములు
కువలయ పతి సంతరించి కోరిన ప్రజకున్
వ్యవసాయ బహుళతకున్
యువిరళముగ వొడగ వలయు నవద్యుల్ వేలన్.

అదను పదను కనిపెట్టి ఆయా సమయాల్లో ఏలాంటి విత్తనాలను రాజులు వ్యవసాయదారులకు యివ్వాలో వ్యవసాయ విస్తరణకు అధికోత్పత్తికి పాటుబడి రాజ్యాన్ని ఎలా సుభిక్షం చేయాలని తన రుక్మాంగధ చరిత్రలోని యీ పద్యంలో బహుపసోన్జ్ఞంగా చెప్పాడు ప్రోడకవి మల్లన. రాజులకు రాజనీతికి వ్యవసాయ సమృద్ధికి అధికోత్పత్తికి ఉన్న పరస్పర సంబంధాన్ని ఎంతగానో వివరిస్తుంది యీ పద్యంలోని భావం.

అనేక విధాలైన విత్తనాలను రకరకాలైన వడ్లను ప్రజలకు సమకూర్చి తక్కువ వ్యవధిలో ఎక్కువ పంటలను పండించి దేశాన్ని ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఆనాటి పరిపాలకుల రాజుల విద్యుక్త ధర్మమని మన సాహిత్యం ఎంతగానో చెప్పింది. రుక్మాంగధ కావ్యకర్త, వివిధములగు విత్తనములని సేర్కొన్నప్పుడు పొట్టి పొట్టి వంగడాలు కూడా ఆ జాబితాలో ఉన్నట్లు హించుకోవచ్చు. మహకవులు సైతం అధికోత్పత్తిని వ్యవసాయాభివృద్ధిని ఎంతగానో గ్రహించి తమ సాహిత్యంలో కవిత్వంలో దానికి చెక్కుచెదరని స్థానం కల్పించారు.

ఆర్థిక సాంఘిక సాంస్కృతిక రాజకీయాధి సమస్యలన్నీ వ్యవసాయాభివృద్ధి మీదనే ఆధారపడి ఉన్నాయనే విషయాన్ని ప్రాచీన సాహిత్యం విస్మరించలేదు. కనుకనే ఆనాటి వాంగ్మయం కూడా వ్యవసాయంలో విత్తనాల సేకరణలో ఆధునీకరణను ప్రవేశపెట్టమని రాజులను ఉద్బోధించింది. మనకు యిప్పుడున్న గ్రీన్ రివల్యూషన్ అనే మాటకు పై పద్యంలోని భావం అక్షరాలా సరిపోతుంది. మనకున్న వ్యవసాయిక సాహిత్యం తక్కువేనా కాదు.

ప్రస్తుతం మన ప్రభుత్వం వ్యవసాయానికి ఎంతో దోహదం చేసే అధికోత్పత్తికి పాటుపడుతూ ఉంది. క్రొత్త క్రొత్త విత్తనాలు రూపొందించింది. హరిత విప్లవం వెల్పింది. వ్యవసాయంలో పలు శాస్త్రవిజ్ఞానాన్ని సంపాదించింది. రక్షకాల సాధనాలు కనిపెట్టింది ఇంకా ఎంతో కృషిచేస్తూనే ఉంది యీ రంగంలో కాని ప్రాచీనకాలంలో యీలాంటి ప్రయోజనాత్మకమైన విజ్ఞానాభివృద్ధి శాస్త్ర విజ్ఞానం యీ రంగంలో ఎక్కువగా లేకపోయినా సాహిత్యరంగం క్రొత్త క్రొత్త వంగడాలను కనిపెట్టి పైరుసంపదల్లో అభివృద్ధిని సాధించే దానికి ఎన్నెన్నో అమూల్యములైన సలహాలిచ్చింది మన సాహిత్యం!

మనప్రాచీ సాహిత్యంలో యీలాంటి అవరూపవిషయా లెన్నెన్నో ఉన్నవి. వాటి నన్నిటిని నేటి కాలానికి సమన్వయించుకోవడం మన విధి.

- యిరమాటి ఆదిశేషారెడ్డి.

"పుడమి తల్లికి పురిటి నొప్పులు"

డా. పొర్లపాటి గంగాధరరావు రచించిన కొత్త వాటర్‌షెడ్ విజయవాడ "నళ్ళ కళా నికేతన్" ఆంధ్ర భారతిలో "థియేటర్ కన్‌సెర్ట్ యం" పబ్లిక్ సంక అధ్యర్థాన ప్రదర్శింపబడింది.

నేటి సింహిక దుకాదారాలు మానేసి వాతి, మనిషంగా గ్రామవాసుల దుఃఖాలు ఆంతరింపజాలి, ధనవంతులు పెద్దల సేవానికి అన్యాయాలు, అనాథస్త్రీలపై మానభంగ మ్మేలు నిరర్థాలము కావాలంటే, పుడమి తల్లి, మరల కొత్త రకమైన ధర్మచింతన మంచి మనసుగల పిరులను పుటి చంపుకోవాలి, అనీఅధునిక సింహిక ప్రశ్నలను మనం ముందట నిలిపే నాటకము, ప్రేక కులను వెన్నుపుటి వెలుకువగా ఉండాలని బోధిస్తుంది.

కుమారి వై. రాజకుమారి, రంగమ్మగా, టి. వి. రమణ, గ్రామ వైద్యుడుగా, శ్రీయుతులు ఎస్. గురుమూర్తి, డా. సి. నరసింహం, బహదూర్ షా, ఎలిపి రావు పైదులు ఇందులో పాత్రధారులు.

డా. సి. నరసింహం దర్శకుడు.

సుబ్బులక్ష్మి గానకచేరి

శ్రీ త్యాగరాయ గానసభ, వారి ఆడిటోరియంలో శ్రీ త్యాగరాజస్వామి వారి 132—వ ఆరాధన మహోత్సవములు జరుపుకున్నారు.

శ్రీ నూకల చిన్న సత్యనారాయణ, హైదరాబాదు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల తదితర విద్వాంసులు కలిసి, త్యాగరాయ పంచరత్న కీర్తనలన్ని గోష్ఠి గానం చేశారు.

అటు తరువాత, కుమారి ఎం. సుబ్బులక్ష్మి వద్ద గాత్ర కచేరి జరిగింది. శ్రీ వెంపటి రామాంజనేయులు వయలినుతో, శ్రీ పి. వి. జానకి రామను మృదంగంతో సహకరించారు.

కుమారి సుబ్బులక్ష్మి ఎన్నో సంవత్సరాలుగా సంగీతము నేర్చుకున్నా, గాత్ర కచేరీలు చేయుట వాడుక లేదు. అయినా, ఈ రోజు కచేరి భాగానే అనిపించింది.

చతురశ్రజాతి త్రిపుట తాళంలో "తనీ" చక్కగా అయి పలుకులలో శ్రీ పి. వి. జానకి రామను మృదంగ వాద్యమును వినిపించారు.

శ్రీమతి పర్వీన్ నాట్యం

దక్షిణ భారత సాంస్కృతిక సంస్థ, హైదరాబాదు, ఈ మధ్య రవీంద్రభారతిలో భరత నాట్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

న్యూఢిల్లీ "నాట్య కళాలయం" డైరక్టరు శ్రీ కె. ఎస్. దక్షిణామూర్తి వద్ద భరత నాట్యమును నేర్చుకున్న ఈ నర్తకి చక్కని హావభావములతో నృత్యం చేశారు.

కూచిపూడి నృత్యశైలిలో, "సమ్మద, తాండవము" "కృష్ణ శబ్దము" తరంగం ముఖ్యాంశములు. శ్రీ జయరామరావు నటువాంగం చేశారు. శ్రీమతి వి. ఎస్. సుందరి సహకార గానము, శ్రీ శంకరన్ వేణువు, శ్రీ దండపాణి మృదంగంతో సహకరించారు.

శ్రీ పి. శివశంకర్ ఎం. పి., ముఖ్య అతిథిగా కళాకారులను సన్మానించి, నర్తకికి తెలుగు, తమిళ భాషలు తెలియనందున అభినయము, నృత్యము దెబ్బలిస్తున్నట్లున్నది అన్నారు.

-వా.సు.

మనసినిమాలు

పేలవంగా వుంటున్న సంభాషణలు

(రు. 10 బహుమతి పొందిన రచన)

ఇదివరకు సినిమాలు చూస్తుంటే మనమూ ఒక సినిమాకు కథ వ్రాయగలమనిపించేది— మరి యిప్పుడు కిదే కాకుండా సంభాషణలను కూడా అతి సులభముగా వ్రాయగలమనిపిస్తుంది. సినిమా కథలు, సంభాషణలు ఇంత పేలవంగా ఉండటానికి కారణమేమిటి?

శ్రీమతి లలితా మల్లేశ్వరరావు
శ్రీకాకుళం.

అరణ్య కాండ

యామిజోల పద్మనాభస్వామి

9 వ సర్గ

న తచ్ఛక్తస్త మనుప్రాప్య
న్యాస రక్ష తత్పరః
వనే తం నిహతేత్యేవ
రక్షన్ ప్రత్యయమాత్మనః 19

ముని సర్వాత్మనా ఆ కత్తిని భద్రంగా కాపాడాలనే దీక్ష తో తనపై ఆ భటునికి నమ్మకం బాగా కలగాలనే అభిప్రాయముతో దానిని సర్వదా చేత ధరించి అడవిలో తిరుగుతూ వుండేవాడు.

యుత్ర గచ్ఛ త్యుపాదాయం
మూలాని చ ఫలాని చ
న వినా యాతి తం భడ్గం
న్యాస రక్షణ తత్పరః 20

కందమూలాలూ ఫలాలు తెచ్చుకునేందుకు వెళ్లాలి కదా! ఆ వెళ్లేటప్పుడు ఖడ్గం పెట్టి ఆ కత్తిని వదలక గట్టిగా పట్టుకుని వెళ్లేవాడు. (దానిని విడిచి ఎక్కడికీ వెళ్లేది లేదు.)

నిత్యం శస్త్రం పరిక్షిప్తం
క్రకేణ సతపోధనః
చకార రవ్రీం స్వాంబుద్ధిం
త్యక్త్వా ఆటవీ నిశ్చయమ్ 21

సర్వకాల సర్వావస్థలలోనూ మిగడియులా ఆ కత్తిని ధరిస్తూ తిరగడములో మునికి తనపై నమ్మకం పెరిగి బుద్ధి పోయి క్రూరంగా తయారయింది.

(సశేషం)

తనమీమాంస:

ఏది పాపం? ఏది పుణ్యం?

అరుణ, రాము సహాధ్యాయులు. అయితే ఆస్తిలోను, అంతస్తులోను, కులంలోను ఇద్దరికీ మధ్య అడ్డు గోడలున్నాయి. రాము తండ్రి అరుణ వాళ్లింట్లో పోలేరు. అయినా సంస్కారం, మంచితనం ఉన్న అరుణ, రాముని అభిమానిస్తుంది. పది వేల రూపాయలు కట్నం తక్కువయిందని పెళ్లి పీటల మీద నుంచి లేచిపోయిన యువకుని కాదని, పెద్దలని ఎదిరించి రాముని వివాహమాడుతుంది అరుణ. ఫలితంగా కట్టుబట్టలతో బయటకు వెళ్లిపోవలసివస్తుంది. పట్టంలో కాపురం పెట్టిన రాముని అతడి స్నేహితుడు రాము ఆదుకుని ఉద్యోగం అప్పిస్తాడు. రాముకి ఒకవాడు గుండెపోటు వస్తుంది. అతడికి శస్త్ర చికిత్స చేయాలని, లేకపోతే జీవించడని, శస్త్రచికిత్సకు పదివేల రూపాయల ఖర్చవుతుందని డాక్టర్ అరుణకు చెబుతాడు. అరుణ తండ్రి దగ్గరకు వెళ్లి అర్థిస్తుంది. అయినా ప్రయోజనం ఉండదు. నువ్వెవరవో, నేనెవరివో అంటాడు తండ్రి. రాము రిక్షాలో తనకు ఉద్యోగం ఇప్పిస్తాడని యజమాని దగ్గరకు వెడుతుంది. ఆ నీకు పది వేలు కావాలి. వాకు పది నిముషాలు కావాలి. నీకు అన్నట్లు నే వా వాటిని తలపులు పిల్లలేలా పీ కోసం తెరిచి ఉంటాయంటాడు" యజమాని.—టి. వి. నిలిచిన్ కారి రంగుల చిత్రం "ఏది పాపం? ఏది పుణ్యం?" చిత్రంలో పతాక సన్నివేశం మొదటివరకూ కథ వుంది.

యువ దర్శకుడు కె. రామి ఈ కథను అత్యంత ప్రతిభావంతంగా చిత్రీకరించారు. విరామ సమయం వరకు పల్లెటూరి అందాన్ని, కొంత హాస్యాన్ని మేళవించి కథను మలుపుతూ రక్తి కట్టించారు. ఈ చిత్రం చూసిన వారికి దర్శకుడుగా రామి ఎదిగా దనిపిస్తుంది. కథకు ముగింపు కూడా తక్కువగా అయ్యారు.

అరుణగా సుహాసిని, రాముగా చంద్రమోహన్ నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొంటుంది. ఈ చిత్రానికి నిజానికి సుహాసిని నటన ప్రాణం అని అనవచ్చు. దండోరా తుమ్మరాలాగా మాతన్ ప్రసాద్ కొత్త తరహా హాస్యాన్ని అందించాడు. ఇతర పాత్రలను కరణరావు, సరోజ, తక్రపాణి, పారిజాతం, జయశాస్త్రి, విజయలక్ష్మి, సిరిది మొదలయినవారు పోషించారు.

సత్యం సంగీతదర్శకత్వంలో అరుణ, రాము పాడిన పల్లె పాట "మన మనసులో" ఏవో "మూగో శతాబ్దాలు కలుగజేస్తుంది. పాటా బోగ్రఫీ, గోపి మాటలు ప్రత్యేక ప్రశంసలు పొందగలుతాయి. సెన్సార్‌వారు ఎ. సర్టిఫికేట్ పిందుకు లంబ్రాలో తెలియదు కాని కథకుడ కోసం, మంచి పనుల కోసం పల్లెటూరు దూడదగిన చిత్రం యిది. దీనిని ఈ ప్రాంతంలో రర్తా పిలింసిదారు విడుదల చేశారు.

- వెంకటరావ్

ఏడి పాపం? ఏది పుణ్యం?

'అవార్డుల ప్రదానోత్సవం ఎప్పుడు జరుగుతుందో చెప్పు- నేనొక బహుమతి పుచ్చుకోవాల్సి వుంది!'

లేఖలు

సంభ్రమముగా కోలగలదు.

తుమ్మల సుబ్బారెడ్డి బి. వి. గవర్నింగు బాడీ మెంబరు శ్రీ సత్యసాయి బాబా కళాశాల తాడికొండ. (గుంటూరు.

భాండ్వా విజయం

ఆర్యా భాండ్వా ఉప ఎన్నికలో జనతా పార్టీ సాధించిన విజయం ప్రజాస్వామిక శక్తుల విజయం. జనతా పార్టీ అభ్యర్థి శ్రీ ధార్‌రేను వోడించడానికి శాయశక్తులా కృషి చేసిన కాంగ్రెస్ (ఐ) ఘోర పరాజయం పొందింది. దీనినుండి కాంగ్రెసు (ఐ) గుణపాఠం నేర్చుకోవాలి. చిక్కమగళూరులో విజయం సాధించగానే మొదలైన ఎమర్జెన్సీ సమర్థన ఎలాంటి పరాజయాలను తెస్తుందో కాంగ్రెస్ (ఐ) వారు దీన్ని బట్టి గ్రహించాలి. మధ్యప్రదేశ్ ప్రజలు నియంతృత్వ శక్తులకు శాశ్వతంగా సమాధి కట్టామని మరోసారి నిరూపించారు. ఆర్. ఎస్. ఎస్. భూచాయి మాసి ప్రజలను భయపెట్ట లేదని మరోసారి రుజువయ్యింది. జనతా పార్టీ పటిష్టంగా ఉంది ప్రజా సమస్యలను చేపట్టి పరిష్కరించినట్లయితే 1982 ఎన్నికలలో జాతీ జనతా పార్టీకి తిరుగే లేదని చెప్పవచ్చు.

పి. అచ్యుతరామారావు 30.9.16 బాబా తోట. విశాఖ—4.

బస్ పెట్టెర్

ఆర్యా, విజయవాడ మూడవ నెంబరు, పద్దెనిమిదవ నెంబరు బస్సు రూట్లు విపరీతంగా పెరిగి పోయి మార్పులు వ్యయాసకాశ. ఇక్కడ రోజు రోజుకు ప్రయాణికుల సంఖ్య అధికమగుచున్నది. వీరు ఎండలో నిలబడి బస్సు కొరకు ఎదురు చూడవలసి వస్తున్నది. అల దాచుకొనుటకు వీడ లేదు. కావున మునిసిపల్ అధికారులు గాని, స్వచ్ఛంగ సంస్థలు గాని పూనుకొని వేసవి కాలమునకు ముందుగనే ఒక బస్సు 'సెల్టరును నిర్మించగలరని ఆశిస్తున్నాను.

సామంత పూడి, దశరథరామరాజు ముఖాసామ్యాంపాడు విజయవాడ—11

మన అల్ రౌండరు

ఆర్యా ఢిల్లీలో జరిగిన 5 వ టెస్టు పోటీలో తన 9 వ టెస్టులో సెంచరీ సాధించి 'మెన్ ఆఫ్ ది మ్యాచ్'గా గుర్తింపబడిన మన అల్ రౌండరు కపిల్‌దేవ్‌కు మా హృదయ పూర్వక అభినందనలు. కపిల్‌దేవ్‌ను ఎంపికచేసిన బోర్డు మెంబరులకు మా అభినందనలు.

ఎస్. ఎస్. బిత్వల్ ఎస్.కె.సి.జి. కాలేజి పర్లాకిమిండి.

వ్యక్తి ఆరాధన

ఆర్యా 11.1.1949 ఆంధ్ర పత్రికలో శ్రీ కె. వి. శేషయ్య శ్రీ చెన్నారెడ్డి తమకు ప్రేమ ఉన్న వారిని తనకు అప్పులంటిన వారిని, తన స్నేహితు వి తప్పులు చేసినా మోసాలు చేసినా జటినంగా విమర్శిస్తారని అన్నారు. ఇది అతని ప్రత్యేక అని శ్రీ కె. వి. శేషయ్య అభిప్రాయం సడుతూ వ్రాసినారు. ఇది నాకు మాత్రమే వ్యక్తి ఆరాధన అనిపించుటుంటుందని నా భావన. శ్రీ చెన్నారెడ్డికి శ్రీమతి ఇందిరాగాంధీకి ఎవలేని అభిమానమని తెలిసినారు. అది విజ్ఞప్తి శ్రీమతి గాంధి చేసిన తప్పులను శ్రీ చెన్నారెడ్డి ఖండించే వారు. ఒక వేళ ప్రముఖులు తమ పదవి కొరకు ఖండించ లేక పోయి ఉండవచ్చు. కాని ప్రముఖ రాష్ట్ర పతి సంజీవరెడ్డిని ఇందిరాగాంధి 1969 లో రాష్ట్రపతికి పుర్రకు ఘోర్తరని చెప్పి వి. వి. గారిని పోటీకి నిలబెట్టి బది. ఇది ఎంతటి రాజకీయ ద్రోహమో మనమను చెప్పలేము. శ్రీ కె. వి. శేషయ్య చెప్పినటు గా చెన్నారెడ్డి అప్పుడు శ్రీమతి గాంధిని వ్యతిరేకించి శ్రీ వీరాల సంజీవరెడ్డి గారిని బలపరచి ఉండాలి.

కె. వి. యస్. రామిరెడ్డి, సెకండు బి.కెమిస్ట్ (సివిల్) సిద్ధార్థ కాలేజి. విజయవాడ.

గోళ్లపల్లిలో అంతర్జాతీయ సాంస్కృతిక కేంద్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 12:

ఇక్కడకు 35 కిలోమీటర్ల దూరాన గల గోళ్లపల్లిలో త్వరలో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే ఒక అంతర్జాతీయ కేంద్రం ఏర్పాటు కాబోతుంది. ఈ కేంద్రాన్ని శ్రీ శివబాల యోగి మహాదేవ ట్రస్టు ప్రారంభిస్తుంది.

జనతా పార్టీ వాయకారులు, శాసన విధ్యురాలు శ్రీమతి పి. లక్ష్మీకాంతమ్మ ఈ కేంద్రానికి 20 ఎకరాల భూమిని విరాళం మిచ్చారు.

జ్ఞానయోగ మార్గంలో సాధనాలను ఆచరించటమే ఈ సంస్థ ఉద్దేశ్యమని శ్రీ శివబాలయోగి పత్రికా విలేకరులకు చెప్పారు. ఆచరణ ద్వారా సిద్ధాంతాలను అనుభవంలో తేవచ్చునని, సాధన ద్వారా ఆధ్యాత్మిక వాస్తవాలను అవగాహన చేసుకోవచ్చునని ఆయన చెప్పారు.

భారత దేశం, శ్రీలంకలలో ఇప్పటికే ఈ విధమైన కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గోళపల్లి కేంద్రం నిర్మాణం ఈ ఏడాది జూలైనుండి ప్రారంభం కాగలదని స్వామీజీ చెప్పారు.



(ఈ క్రింది 'మా వూరి సమస్య' పంపినవా రందరికీ ఒక నెలరోజుల పాటు ఆంధ్రపత్రిక పంపుతాము. సికర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు టిడిసన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ నవస్య పోస్టు కార్డుల పంపిన నూత్రమే ప్రచురింపబడును.)

యెడారెడ్డిపల్లె సమస్య

మా వూరి రైతులకి నీరందించే కన్నమ్మ చెరువు తెగిపోయేట్లు ఉంది. దీని క్రింద 100 ఎకరాలు సాగుబడి అవుతున్నాయి. వెంటనే మరమ్మత్తులు చేయించాలి.

కుమారి పి. వాణిశ్రీ, యెడారెడ్డిపల్లె నాగర్ కర్నూలు తాలూకా, (మ. న.) 509209.

హైమవతిలో....

. ఆనువత్రి వుంది కాని దానిలో మందులు నక్రమంగా దొరకవు.

జి. సుశీలమ్మ, వాలంటరీ వర్కరు, హైమవతి, పుడకసిర తాలూకా, అనంతపురం.

పెద్ద బొమ్మలాపురం కొరత

మా వూ

కర్నూలు జిల్లా వార్తలు

ఎమ్మిగనూరులో యస్ యస్ యస్ శిబిరము

కర్నూలు ఎన్. టి. ఆర్. సి. కాలేజీకి చెందిన యస్. యస్. యస్. స్పెషల్ ప్రోగ్రాం ఆఫీసరు శ్రీ జి. దేవరాజ ఆధ్వర్యాన ఎమ్మిగనూరు హరిజనవాడలో 10 దినాల శిబిరం నిర్వహింపబడింది. శిబిరానికి శ్రీ యం. జి. ఇస్సు ప్రారంభోత్సవం చేశారు.

కుమటి సమావేశం ఎమ్మిగనూరు తాసిల్దారు శ్రీ జి. రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మిగనూరు శాసనసభ్యుడు శ్రీ జె. ఆర్. పాలెం మంతరెడ్డి యస్. యస్. యస్. వాలంటీర్లకు బ్యాడ్జీని కొనియాడారు. అదేని కాలేజి యస్. యస్. యస్. ప్రోగ్రాం ఆఫీసరు శ్రీ పి. వి. రాజు అయుస్సుక్షిప్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. ఇన్న ప్రసంగించారు.

కార్మిక లపట ఉదాసీనత

ఆదోని జాతీయ జనుము కార్మికుల యూనియను అధ్యక్షుడు శ్రీ కె. పాపు మంతప్ప — సేషల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ వైఖరిని విమర్శిస్తూ ఆదోని జనుము కార్మికుల జీతం 25 శాతం పెంచాలని కరువుభత్యం 1 పాయింటుకు 23 పైసల నుండి 27 కు పెంచాలనీ తొలగించిన కార్మికులను పనిలోనికి చేర్చుకోవాలనీ ఫిటర్ పేస్ట్రీలకు సక్రమ జీతాలు చెల్లించాలనీ లాండ్ పికర్సుకు కనీస వేతనం ఇవ్వాలనీ రెండు నెలల క్రితమే ఆదోని కాటన్ మిల్లు యాజమాన్యాన్ని కోరినా వారు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించారు. దానికి నిరసనగా శ్రీ రాచయ్య శ్రీ శంకరయ్యసింగ్ విరాహరణకు పూనుకొన్నారనీ ఆదోని టెక్స్‌టైల్ కార్మికులు అందరూ ఇందుకు సహకరించి మార్చి 1 నుంచి సమ్మెకుపయోగించాలనీ కోరినట్లు మా విలేఖరితో చెప్పారు.

ఆలూరులో కులాంతర వివాహం

ఆలూరు శాసనసభ్యుడు శ్రీ మసాల ఈరన్న సమక్ష మున ఆలూరు మాజీ సర్పంచు శ్రీవీరప్పరెడ్డి కొడుకు శ్రీతిలయయ్య (వాల్మీకి కులం) భారతి అను బ్రహ్మణ కన్యను పెండ్లి చేసికొన్నాడు.

అభ్యుదయ పాఠశాల కమిటీ

ఆలూరులోని అభ్యుదయ పాఠశాలకు కొత్తగా గ్రామ పంచాయితీ సర్పంచు శ్రీ బి. దేవేంద్రప్ప అధ్యక్షుడుగను స్కూలు హెడ్మాస్టరు శ్రీ వి. ఎస్. రామచంద్రన్ కార్యదర్శిగను ఆలూరు శాసనసభ్యుడు శ్రీ మసాల ఈరన్న పాటశాల కమిటీకు అధ్యక్షుడుగను ఎన్నుకోబడినారు. శ్రీ ఎస్.పి.కే. అహ్మద్ హుస్సేన్ మెంబర్లుగా ఎన్నుకొనడం జరిగింది.

కుటుంబ సంక్షేమ శస్త్ర చికిత్సలు

ఆదోని తాలూకా పెద్దతుంబళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సలకు ప్రారంభోత్సవం జరిగింది. పెద్దతుంబళం కేంద్రానికి 818 కేసులు లక్ష్యంగా నిర్ణయించగా ఇంతవరకు 25 పేరన మీ 125 ట్యూబెక్టమీ కుటుంబ నియంత్రణ చికిత్సలు జరిగాయి. ముఖ్యంగా స్త్రీలు శస్త్రచికిత్సలలో ఆసక్తి చూపిస్తున్నారు.

ఆదోని డివిజనులో జనవరి ఫిబ్రవరి— ఇంతవరకు 56 కుటుంబ నియంత్రణ చికిత్సలు జరిగాయి. ఆదోని ప్రభుత్వ స్త్రీల హాస్పిటలు యందు 483 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జరిగాయని తెలిపారు.

తూనీలశాఖ దాడులు

కొలతలు— తూకాలు శాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ మంగపతిరావు ఆదోని తూనికలు— కొలతలుశాఖ ఇన్స్పెక్టరు శ్రీ పి. వి. నారాయణరెడ్డి పరోయంతో ఎమ్మిగనూరులో కొన్ని దుకాణాలపై దాడులు జరిపారు. చట్టం ఉల్లంఘించిన 20 వ్యాపార సంస్థల నుంచి రు. 600 కాంపౌండు ఫీజు వసూలు చేయడం జరిగింది. ఇందులో 2 సహకార సంస్థ లున్నట్లు తెలిపారు. (స్వ. వి.)

సంధ్యాలలో ఇండ్లస్థలాల పంపిణీ

సంధ్యాల పట్టణంలో వెనుకబడిన వర్గాలలోని 49 యిండ్ల స్థల పట్టాలు యొసగబడిన శ్రీ విశ్వేశ్వరపుర నిర్మాణానికి సబ్ కలెక్టరు శ్రీ రాదే శ్యాం గోయలు శంకుస్థాపన గావించారు. సమావేశానికి శాసన సభ్యులు శ్రీ బోజ్జా వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యకర్తలు శ్రీ యస్. ఎ. సలాం భాష్ జి. కొండయ్య టి. యం. రామయ్య ఉపన్యసించారు. రిపబ్లిక్‌దినంనాడు డిప్యూటీ తహశీలుదారు శ్రీ నరసింగరావు 229 పట్టాలు పంచారు. సబ్ కలెక్టరు మిగతా వారికి త్వరలో పట్టా లిస్తామని రోడ్డు, బావి విద్యుచ్ఛక్తి వగైరా సౌకర్యములు కల్పిస్తామని హామీ యిచ్చారు.

దివర్లిక్ దిన సందర్భంలో పీపిల్సు అసోసియేషన్ ఫిక్రియేషన్ క్లబ్బు క్యారంబోర్డు ఆట పోటీలను నిర్వహించారు. డబుల్సులో శ్రీ యస్. యం. గౌసు యస్. మహేశ్వరరావు గెలిచారు. శ్రీ కె. నాగిరెడ్డి పి.సామ్యుయల్ వోడారు. సింగిల్సులో శ్రీ యస్. మహ్మద్ గౌసు గెలుపగా శ్రీ మహేశ్వరరావు వోడారు. క్లబ్బు అధ్యక్షులు శ్రీ మరియాదాస్ విదంబరప్ప బహుమతులు పంచారు.

కర్నూలులో బి. ఇడి, ప్రథమగ్రేడు పండితుల సంఘం

కర్నూలు జిల్లా బి. ఇడి. ప్రథమశ్రేణి పండితుల సంఘానికి ఈక్రిందివారు కార్యవర్గానికి ఎన్నికయినారు. అధ్యక్షులు శ్రీ సి. కొండారెడ్డి కార్యదర్శి శ్రీ టి. వి. సుబ్బారావు ఉపాధ్యక్షులు సర్వశ్రీ జి. వెంకటరెడ్డి పి. వేణుగోపాల్ హెచ్. రామలింగం కోశాధికారి ఎన్. శ్రీధరమూర్తి సంయుక్త కార్యదర్శులు ఎస్. మహ్మద్ అజాం కె. చెన్నారెడ్డి ఎస్. ఎల్. మల్లేశ్వరరావు.

రెతు జనోత్సవం

స్థానిక ప్రత్తి పరిశోధనా స్థానంలో జరిగిన రైతు జనోత్సవ సమావేశంలోఆంధ్రప్రదేశ్ రవాణా శాఖామంత్రి శ్రీ ఎ. వెంగళరెడ్డి ప్రసంగించారు.

సభకు స్థానిక శాసన సభ్యులు శ్రీబోజ్జా వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. పరోయ ప్రత్తి పరిశోధకులు శ్రీ కాదరుబాద్—రవీంద్రనాథ మంత్రిని రైతులను సభకు ఆహ్వానించారు. మిమ్మట ప్రత్తి ప్రసీనులు శ్రీ డి. ఆర్. పడాకీ మాట్లాడారు.

సంధ్యాల సహకార చక్కెర ఫాక్టరీ డైరెక్టరు

శ్రీమతి పి. వి. వనజాబాయి ఉన్నపించారు.

ఈ సందర్భములో ప్రత్తి జొన్న వివిధ రకములగు ఫలప్రదర్శనానికి మంత్రి శ్రీ వెంగళరెడ్డి ప్రారంభం గావించారు. ప్రత్తి పరిశోధన నిపుణులు శ్రీ జి. ఆర్. పడాకీ చిరుధాన్యములు ప్రసీణులు శ్రీ యు. జి. ప్రసాదరావు తక్కిన నిపుణులు మంత్రికి వివరించారు. జిల్లా వ్యవసాయుడిపీ డైరెక్టరు శ్రీ ఇ. వి. ప్రసాదరావు సంధ్యాల సహాయ వ్యవసాయ శాఖాధికారి డా. పి. నారాయణచౌదరి కర్నూలువ్యవసాయశాఖసహాయకుడైరెక్టరు శ్రీ నాగనబ్బా రెడ్డి వేదికకు విచ్చేసారు. ఎరువుల కంపెనీవారు తమ సాలు ప్రదర్శనలు చేశారు. నహాయ ప్రత్తి నిపుణులు శ్రీ యస్. మహబూబ్ అలి కృతజ్ఞతాభివందనము లర్పించారు.

రైతులకు విరివిగా రుణాలు

కర్నూలు జిల్లాలో తరుచు కరువుకు గురి కాగల తాలూకాలలోని సన్నకారు చిన్న కారు రైతులకు విరివిగా ఋణాలు ఇవ్వడానికి వ్యవసాయార్థికి అభివృద్ధి సంస్థ నిర్ణయించి వదనీ ఈ ఋణాలను ఈ శాఖకు చెందిన ప్రాథమిక వ్యవసాయాభివృద్ధి బాంకులు మంజూరు చేయగలదనీ బాంకు ప్రాంతీయ అధికారి శ్రీ సి. వాచ్. ఎ. పి. నూరి తెల్పారు.

ఈ సంవత్సరం జిల్లాలో రైతులకు ఋణంగా ఇవ్వవలసిన రు. 95 లక్షలలో ఇంతవరకు రు. 50 లక్షలు పైగా పంచినట్లు శ్రీ నూరి తెల్పారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో మిగతా ధనాన్ని పంచగలమనీ బనగానపలి సంధ్యాల కోయిలకుంట్ల తాలూకాలలో రైతులు ట్రాక్టర్ల కొనుగోలుకు పాలమండి అడుగుచున్నారు. ఈ సంవత్సరం 15 ట్రాక్టరు అందజేశామనీ వచ్చే మార్చిలోగా మరో 15 ట్రాక్టరు అందజేయగలమనీ" శ్రీ నూరి తెల్పారు.

పనికి ఆహారం

కర్నూలు పంచాయితీ సమితిలోని తరువా గ్రామంలో పనికి ఆహారం పథకం క్రింది రు. 2 లక్షలు పైబడిన అభివృద్ధి పనులు మరుగ్గా జరుగుతున్నట్లు తాలూకా పౌర సంబంధాధికారి శ్రీ టి. భాస్కరరావు తెలియజేశారు. రు. లక్ష వరకు ఖర్చుయ్యే అంచనాలో తిలా పరిషత్ ఉన్నత పాటశాల భవనం రు. 13 వేల ఖర్చుతో ప్రాథమిక పాటశాల భవనం నిర్మిస్తున్నారు. రు. 6 వేల ఖర్చుతో వీధులలో బండలు పరుస్తున్నారు. బలహీన వర్గాలకు చెందిన సన్నకారు మధ్యతరగతి రైతుల భూములలో రు. లక్ష ఖర్చుతో 10 సామూహిక వ్యవసాయ బావులు త్రవ్వుతున్నారు. వీటి కింద దాదాపు వంద ఎకరాలు సాగవుతుందనీ గ్రామ సర్పంచ్ శ్రీ జి. పుల్లారెడ్డి అన్నారు.

తాండిపత్రి

బలహీనవర్గాల వారికి 1074 మందికి యిళ్లస్థలాలు పట్టా లను స్థానికశాసనసభ్యులు శ్రీ డి. వెంకటరెడ్డి పంచిపెటారు. ఇళ్లస్థలాలు నిచ్చిన వారిలో వాల్మీకులు, రజకులు, ఇతర అర్హులుగా వెనుకబడిన తరగతుల వారున్నారు. శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ షేక్ హమీద్‌గారు మాజీ సమితి అధ్యక్షుడు శ్రీ బి. కె. బలిరెడ్డి తాలూకా పౌర సంబంధశాఖాధికారి ప్రసంగించారు. తర్వాత బి. డి. ఒ. గారు వ్యవసాయ బుణాలకు, బలహీన వర్గముల పిల్లలకు పాట్యపుస్తకములు పంచిపెటారు.

డా. జకీర్ హుస్సేన్ సంస్మరణ

మాజీ రాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్ 82వ జన్మదినోత్సవాన్ని పరంగుట్లలోని జిల్లా సమాచార కేంద్రంలో జరిపారు.

జమ్మలమడుగులో అమరవీరులకు శ్రద్ధాంజలి

స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి. చలపతి అధ్యక్షతన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. వర్ధంతిని పురస్కరించుకొని అమరవీరుల దినంగా శ్రీ చలపతిగారు ప్రసంగించి జోహార్లు అర్పించారు.

స్థానిక సమితి కార్యాలయములో, స్థానిక కళానికేతన్ ఆవరణలో అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రగతి కళానికేతన్ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు వైద్యరత్న డాక్టర్ ఎం. పి. మునిరెడ్డి డాక్టర్ యార్లగడ్డి బాబు ప్రసంగించారు. సభకు ఉపాధ్యక్షులు డాక్టర్ సి. ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు.

సర్పంచుల సమావేశం

పెనగలూండ సర్పంచ్ శ్రీ అయిలయ్య అధ్యక్షతన హనుమకొండలో జరిగిన హనుమకొండ సమితి సర్పంచుల సమావేశం 3,930 హెక్టార్ల అక్రమ్యనికిగాను 3,513 హెక్టార్లలో ఎక్కువ దిగుబడినిచ్చే వంగిడాలను వేసినట్లు తెలియజేయబడింది. పశు సంవర్ధక పథకాల క్రింద 17,301 పశువులకు వ్యాధి నివారకటీకాలను వేసినట్లు, 11,340 పశువులకు వివిధ వ్యాధులు చికిత్స చేసినట్లు, 237 పశువులకు కృత్రిమ పిండోత్పత్తిని కలిగించినట్లు తెలియజేయబడింది.

29 మంది షెడ్యూలు కులాలు, వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి రు. 61,400లు ఋణం ఇవ్వడానికి సంబంధించిన ఋణం దరఖాస్తులను పరిశీలించడం జరిగింది. పనికి ప్రతిఫలంగా ఆహారం పథకం క్రింద 181 పనులను చేపట్టారు. ఈ పనులకు 188 టన్నుల గోధుమలు, బియ్యం ఖర్చవుతాయి. 3,890 మంది షెడ్యూలు కులాలకు చెందిన 837 మంది షెడ్యూలు తెగలకు చెందిన పిల్లలను సమితి పాటశాలలో చేర్పించారు.

వార్తాకదంబం

భువనగిరిలో బాలబాలికల ప్రదర్శనలు

భువనగిరిలో ప్రభుత్వం ప్రైవేట్ పాటశాలలకు చెందిన బాలబాలికలు ప్రదర్శించిన కార్యక్రమాలు కేవలం వినోదం అందించడమే గాక ప్రజాస్వామ్యక విషయాలలో ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్నాయి.

ఈ సాంస్కృతిక కార్యక్రమాలను భువనగిరి సబ్‌కలెక్టరు శ్రీ వంకటాద్రివేణి ప్రారంభించారు. నిర్వాహకుడు శ్రీ పి. సుభాష్ అహూతులకు స్వాగతం చెబుతూ కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు.

చైతన్య విద్యాలయం ప్రదర్శించిన మతిలేని మజారాజా" నాటికకు శ్రీ వాణీ విద్యాలయం ప్రదర్శించిన బాలపతిజ్ఞ" నృత్యనాటికకు ప్రథమ బహుమతులు లభించాయి. విజేత ఉత్తర పాటశాల నిర్వహించిన దారిత్రాత్మక నాటిక భువన విజయం"కు ప్రత్యేక బహుమతి లభించింది. ఉత్తమ బాలనటులుగా కె. శివప్రసాద్ ప్రేక్షకుల ప్రశంసలు పొందారు.

శ్రీ పి. బాలకిష్టారెడ్డి బహుమతులు పంచిపెటారు. భారతీయ సాంస్కృతిక సమితి కార్యదర్శి శ్రీ ఎస్. బాలయ్యయాదవ్ ప్రసంగించారు.

శ్రీమతి గిరిజ బృందం వందన సమర్పణ చేశారు.

రాయదుర్గం స్టేటుబాంక్ చే మహిళలకు ఋణాలపంపిణీ

రాయదుర్గం స్టేటు బాంకు వారు 20 మంది మహిళలకు పాడి పశువుల కొనుగోలుకు, కుట్టు మిషన్ల కొనుగోలుకు రూ. 9500లు పంపిణీ చేశారు. వీరిలో 5 మంది హరిజన మహిళలు కూడా కలరు. బాంకు ఫీల్డు ఆఫీసర్ శ్రీ కె. ఎస్. క్రిష్ణ మూర్తి బ్రాంచి మేనేజర్ శ్రీ డి. క్రిష్ణ మూర్తి రావు తెలియజేశారు.

జిల్లా విద్యాధికారికి వీడ్కోలు

కర్నూలుజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. రామచంద్రరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందినందుకు సందర్భాన ఆదోని ఉన్నత పాటశాలలు ఆయనకు ఘనంగా సత్కరించి వీడ్కోలు ఇచ్చారు.

సభకు శ్రీ టి. వి. యం. నాగరాజు అధ్యక్షత వహించి స్థానికంగా ఒక సాంకేతిక స్కూలును ఏర్పాటు చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు నెహ్రూ మెమోరియల్ మునిసిపల్ హైస్కూలు హెడ్మాస్టరు తొగర్చేటి కృష్ణమూర్తి శాస్త్రి ముఖ్యఅతిథులను ఆహ్వానించారు.

పురపాలకోన్నత పాటశాల తరపున కమిటీ సభ్యులు శ్రీ సి. నవశంకర్, శ్రీ కె. నారాయణ రావు, శ్రీ వి. వేదవ్యాసాచార్, శ్రీ కనక లింగం, శ్రీ నాగేశ్వరరావు, మసూదియా హైస్కూలు కరస్పాండెంటు శ్రీ కె. యం. అబ్దుల్ సత్తార్, హెడ్మాస్టర్ శ్రీ మహ్మదీ ఇబ్రాహీం, సెంట్ ఆంథోనీ హైస్కూలు తరపున హెడ్మాస్టర్ శ్రీ జి. వి. రామిరెడ్డి పూలపోరాలతో డి. ఇ. ఒ. ను సత్కరించారు.

స్థానిక హెడ్మాస్టర్ల తరపున మాజీ యం. యల్. ఏ. శ్రీ హెచ్. సీతారామరెడ్డి దుశ్శాలువతో శ్రీ పెల్లె గారిని సత్కరించారు.

టి. జి. యల్. వి. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ యస్. పి. కనకలింగం వందన సమర్పణ గావించారు.

ఆదోనిలో మట్కా జూదగాండ్ర అరెస్టు

ఆదోని డి. సై. ఎస్. పి. శ్రీ కే. రాయుడు ఇచ్చిన సర్క్యులర్ వారెంటుపై ఆదోని సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ శ్యాం సుందర్, సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీ యస్. వెంకటరెడ్డి, శ్రీ వెంకటనారాయణ, రోషన్ మార్కెటుపై కాంతిలాల్ అను వ్యక్తిపై దాడిచేసారు. 1610 నగదు, మట్కా చీటీలను స్వాధీనం చేసుకొని, కాంతిలాల్‌ను మరో ఇద్దర్నీ అరెస్టు చేయడం జరిగింది.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. ఎస్. రవి, ఆదోనిసబ్‌డివిజన్ ఆఫీసరు బోయ గోవిందప్ప ఇంటిపై దాడి చేసి ఆలూరు సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ క్రిష్ణ మూర్తి, ఆదోని సబ్ ఇన్స్పెక్టర్లు రు. 1480 నగదు, మట్కా చీటీలను స్వాధీనం చేసుకున్నారు. బోయ గోవిందప్ప మరో 6 గురిని అరెస్టు చేయడం జరిగింది.

40 హైస్కూలు భవనాల నిర్మాణం

పనికి ఆహారం పథకం క్రింద ఈ సూలు జిల్లాలో రు. 25 లక్షలతో 40 హైస్కూల్ బిల్డింగుల నిర్మాణం జిల్లా పరిషత్తు చేపట్టినట్లు పరిషత్తు విద్యాశాఖాధికారి శ్రీ టి. వి. యస్. శాస్త్రి అన్నారు. అంతేకాక జిల్లా పరిషత్తు 420 ఎలిమెంటరీ స్కూలు బిల్డింగుల నిర్మాణం చేపట్టినట్లు, అది పనికి ఆహారం పథకం క్రింద ఈ సంవత్సరం పూర్తి చేయడం జరుగుతుందనీ, జిల్లాలో మరో 10 హైస్కూలు బిల్డింగుల నిర్మాణానికి పథకాలు సిద్ధమయినట్లు శ్రీ శాస్త్రి తెలిపారు. దీనితోపాటు 8 సెకండరీ, ఎలిమెంటరీ భవనాలు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు.

హోమియో వైద్యాధికారికి వీడ్కోలు

రాయదుర్గం ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యాధికారి డా. పి. జీవ ప్రకాశ్‌ను కళ్యాణదుర్గం నూతన మదుగులో నూతనముగా ప్రారంభించిన హోమియో వైద్యశాల వైద్యాధికారి బదలీ అయిన సందర్భములో వారికి వీడ్కోలు సమావేశము ఏర్పాటు చేయబడింది. సబ్ రిజిస్ట్రార్ శ్రీ బి. శ్రీనివాసమూర్తి, స్థానిక ప్రభుత్వ వైద్యశాల డెంటల్ అసిస్టెంట్ సర్జన్ డా. యస్. యస్. జాన్సిరావు తాలూకా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ జె. సుందరరాజు, శ్రీ కె. సాలమన్ మొదలగువారు డా. పి. జీవప్రకాశము కృషిని ప్రశంసించారు.

సర్పంచుల సమావేశం

ఇటీవల జరిగిన అనంతపురం జిల్లా రాయదుర్గం పంచాయితీ సమితి సర్పంచుల సమావేశంలో పిరిగెడ్డి గ్రామముసంబంధించిన ఒక బోర్డు భావిని త్రవ్వించుటకు, పనికి ఆహార పథకము క్రింద పల్లెపల్లి గేటుసుండి గొడిశల పలి వరకు, గొర్లపల్లినుండి తాళ్ళ కెరలోళ్ళు మరమ్మతులు చేయుటకు అవసరమైన నిధులు మండలాభివృద్ధి అధికారి శ్రీ కె. సాంబురంగం తెలియజేశారు.

నేరస్తుల అరెస్టు

గత దశరా ఉత్సవాల అల్లర్లు సందర్భాన రజబ్‌సాబ్ హత్యకేసులో ముద్దాయి అయిన మరాటీ శంకర్‌ను ఇటీవల అరెస్టు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

దశరా అల్లర్లలో బుద్ధప్ప హత్యకేసులో ముద్దాయి అయిన షేక్ షాబీని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇంతకు ముందే మరో ముద్దాయి అబుల్ మకూర్‌ను అరెస్టు చేసి జుడిషియల్ కస్టడీకి పంపడం జరిగింది. (స్వ. వి.)

ఇండోచైనాపై మరో జెనీవాసభ: సరోదమ్ సూచన

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 11: 1954 లో జరిగిన జెనీవా సమావేశం మాదిరిలో ఇండోచైనా శాంతి సమావేశం ఏర్పాటు కావాలని ఈ సమావేశంలో గతంలో కన్న ఎక్కువ దేశాలు పాల్గొనాలని కంబోడియా మాజీపాలకుడు ప్రిన్స్ నరోదమ్ సిహనూక్ ప్రతిపాదించారు.

ఆయన ఇక్కడ పత్రికాగోష్ఠి నిర్వహిస్తూ ఈ సమావేశంలో శత్రుతా సుండలోని దేశ సభ్యత్వరాష్ట్రాలు, జపాన్ భారత్‌లు, ఆస్ట్రేలియాసియాదేశాల సంఘ సభ్యులు తాయ్‌లాండ్, సింగపూర్, మలేసియా, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్ పాల్గొనాలని అన్నారు.

ఆయన సోమవారం పెకింగ్ వెళ్ళనున్నారు మొదట్లో ఆయన ఫ్రాన్సు వెళ్లాలను కున్నారు కాని ఆ ఉద్దేశం మార్చుకుని పెకింగ్ వెళ్తున్నారు.

పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు

టెండరు నోటీసు నెం. 30/78-79 తేదీ 1-2-1979

పై టెండరులో పేర్కొనబడిన పనులకు లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పంచాయితీరాజ్, ఏలూరువారిచే సీలువేసిన టెండర్లు రిజిస్టరు కంట్రాక్టర్ల వద్దనుండి కోరబడుచున్నవి. టెండర్లు 22—2—79 తేది సాయంత్రము గం. 4—00వరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం గం. 4—15 లకు టెండర్లుపంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచేగాని, వారిచే నియమింపబడిన వారిచేగాని తెరువబడును.

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు కంట్రాక్టర్ల నుండి 19—2—79వ సాయంత్రము గం 4—30 వి.ం వరకుతీసికొనబడును. పదరు పనితాలాకు టెండరు డాక్యుమెంట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము నుండి 20—2—79 మరియు 21.2.79 తేదీలలో ఆఫీసు పనిచేయువేళలందు పొందవచ్చును.

టెండరులోని యితర షరతులకు పనుల వివరముల కొరకు సమీపమునందలి మండలాభివృద్ధి అధికారి వారి కార్యాలయములోను మరియు పంచాయితీరాజ్ అసిస్టెంటు ఇంజనీరు వారి కార్యాలయములలోను తెలిసికొనవచ్చును.

వరుస నెంబరు	పని పేరు	మొత్తము	ధరావత్తు	కాంట్రాక్టు పని పూర్తి చేయ వలసిన కాలము	టెండరు షెడ్యూలు ఖరీదు	సెల్సు టాక్సు
1.	2.	3.	4.	5.	6.	7.	8.
		రు.	రు.			రు.	రు.పై
1.	ఇ. పి. రోడ్డు కి. మీ. 2/0 నుండి కి. మీ. 5/7 వరకు ముప్పర్రు మార్గంలో, ముప్పర్రు డ్రెయిన్‌వరకు కంకరవేయుట — 2వ రీచ్.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
2.	ఎర్రగుంటపల్లి నుంచి జీలుగుమిల్లి వరకు రోడ్డుకు కంకర వేయుట.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
3.	రంగావరంనుంచి ఆదికలపూడి వరకు రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
4.	జంగారెడ్డిగూడెం నుంచి పంగిడిగూడెం వరకు, రోడ్డుకు కంకరవేయుట — 2వ రీచ్.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
5.	ధర్మవరము నుంచి గౌరవట్టం వరకు రోడ్డుకు కంకర వేయుట. — 2వ రీచ్.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
6.	దేవరపల్లినుంచి పల్లంట్ల వరకు రోడ్డుకు కంకర వేయుట — 3వ రీచ్.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
7.	ఎన్. పై రోడ్డునుంచి లక్ష్మీపురం కలకు పల్లంట్ల మార్గంలో రోడ్డుకు కంకర వేయుట —2వ రీచ్.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
8.	పెనుమాదం నుంచి క్రుగేరుమిల్లి వరకు రోడ్డునకు కంకర వేయుట—2వ రీచ్.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
9.	మొయ్యేరుకాలువ నుంచి ఎన్.రామేశ్వరమువరకు పాలి మార్గంలో రోడ్డుకు కంకర వేయుట.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
10.	యిరవరగరం నుంచి కంతేరువరకు అర్జునుడు పాలెం మార్గంలో రోడ్డుకు కంకర వేయుట —4వ రీచ్.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
11.	గుమ్మడుపల్లి వద్ద హైస్కూలు భవనము నిర్మాణము.	80000	2,000	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
12.	వసంతవాడ వద్ద హైస్కూలు భవనము నిర్మాణము.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
13.	జగన్నాథపురం వద్ద హైస్కూలు భవనము నిర్మాణము.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
14.	తుండ్రు వద్ద హైస్కూలు భవనము నిర్మాణము.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
15.	చిట్టయ్యగూడెం వద్ద హైస్కూలు భవనము నిర్మాణము.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
16.	నారాయణపురం వద్ద హైస్కూలు భవనము నిర్మాణము.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
17.	పేంట్రపవద్ద హైస్కూలు భవనము నిర్మాణము.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
18.	పెద్దవద్ద హైస్కూలు భవనము నిర్మాణము	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
19.	పేరుపాలెం అగ్రహారం పెద్దమట్టపులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు నిర్మాణము.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
20.	ఇ. పి. రోడ్డు నుంచి పి. ఆర్. రోడ్డు వరకు రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు.	45000	1,125	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
21.	పెదవేంద్రపాలెం వద్ద జిల్లా పరిషత్ హైస్కూలు భవనమునకు ప్రత్యేకమరమ్మతులు.	30000	750	ఎల్.ఎస్	6 నెలలు	15	0—45
22.	కె. విజ్ఞాల నుంచి భీమాలపురంవరకు రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
23.	మొగల్తూరు నుంచి పెద్దపట్రు వరకు రోడ్డునకు ప్రత్యేక మరమ్మతులు.	60000	1,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
24.	పూలపల్లి నుంచి అగర్తిపాలెంవరకు రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు.	40000	1,000	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
25.	పూలపల్లి — అగర్తిపాలెం రోడ్డులో 2/0 వద్ద మొగల్తూరువద్ద క్వార్టు నిర్మాణము.	40000	1,000	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50
26.	తణుకులో చిల్డ్రన్స్ పార్కుపై మొదటి అంతస్తు నిర్మాణము.	100000	2,500	ఎల్.ఎస్	6 నెలలు	50	1—50

(సం.) వి. సుబ్బారావు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పి. ఆర్)

బుణం

వ్యాపారాభివృద్ధికోసం, ఆకర్షణీయమైనషరతులపై భవనములు, వ్యాపారము, పొలములు, భూములు, ఫిక్సెడ్ డిపాజిట్లు, ఇమిటేషన్ పనిలు పరిశ్రమలు మొదలైనవారి హామీపై రు. 20,000 లవరకు ఆర్థిక సహాయం లభించును వ్రాయండి లేదా సంప్రదించండి.

Supreme corporation (Bankers)
F 15, Everest, 7th Floor, Near Famous Cine Laboratary, Tardeo Road, BOMBAY-400034. Phone : 395126.

కర్ణాటక రాష్ట్ర లాటరి

ఫలితాల తేది: 10-2-79

			OJ	OK
FIRST PRIZE Sold at:	Rs.	1,00,000	1335354 (Shimoga)	1519670 (Gangavathi)	1209199 (Dharmasthala)
SECOND PRIZE Sold at:	Rs.	10,000	1106720 (Patna)	1485822 (Bangalore)	1153666 (Madras)

1978-83 మధ్య 18,500 మె. వా. అదనం విద్యుచ్ఛక్తికి రు. 15.750 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:

1978—83 సంవత్సరాల మధ్య అదనంగా 18,500 మె. వా. విద్యుచ్ఛక్తిని ఉత్పాదన చెయ్యటానికి రు. 15.750 కోట్లు కేటాయించడం జరిగింది.

73 ఏప్రిల్‌లో ఉన్న 26,000 మె.వా. విద్యుచ్ఛక్తి ప్రణాళికాంతానికి 44,500 కు పెరుగుతుంది.

వచ్చే 5 ఏళ్లలో నమీతాలను సత్వరంగా పంపిణీ చేసే పాటికి ముందుగా విద్యుత్ తీసుకోడానికి కూడా రు. ప్రణాళికలో ఉద్దేశించడమైంది.

దేశంలోని అన్ని ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కావడానికి అభివృద్ధిని త్వరితగతిని సాధించడానికి ఈ అదనపు ఏర్పాటు చెయ్యవలసి వచ్చింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి 8 నెలలలోపు గత సంవత్సరం ఉత్పాదన కంటె 13 శాతం పెరుగుదల కనిపించింది.

ఈ విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో జరిగిన అభివృద్ధి వల్ల రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి పరిస్థితి మెరుగ్గానే ఉంది. గత సంవత్సరం విద్యుచ్ఛక్తి కొరత 15 శాతం ఉండగా ఈ సంవత్సరం 9 శాతానికి దిగింది. విద్యుచ్ఛక్తి నాణ్యంపై చాలా ఆక్షేపణలు అందినవి పూర్తిగానగాని, పాక్షికంగానగాని తొలగించడమైంది.

పామిడి ప్రభుత్వ ఆస్పత్రిలో లేడీ డాక్టర్‌కై అభ్యర్థన

గుంతి, ఫిబ్రవరి 12:

అనంతపురం జిల్లా గుంతి తాలూకా పామిడి గ్రామ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న 20 పడకలలో 16 పడకలు కార్మికులకు సంబంధించినవనీ, గత 8 నెలలుగా ఈ వైద్యశాలలో లేడీడాక్టర్ స్థానం ఖాళీగా వుందనీ, స్త్రీలకు సరియైన వైద్య సదుపాయాలు లేక అనేక యిబ్బందులకు గురి యవుతున్నారనీ మాజీ శాసనసభ్యులు శ్రీ కె. సి. శ్రీరంగయ్య తెలియచేస్తూ, ఇంతకుముందే పేషెంట్లకు పామిడి ప్రభుత్వ వైద్య శాలకు వేయవలసిందిగా వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టరును అర్థించడము జరిగిందనీ కానీ ఫలితం లేకపోయిందనీ అందువల్ల వెంటనే లేడీడాక్టరును పామిడి వైద్యశాలకు వేయుటకు సత్వర చర్యలు తీసుకోవలసినదిగా అభ్యర్థిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రులకు విజ్ఞప్తులు పంపించుకొన్నారు. త్వరలో లేడీడాక్టరును వీరిని పక్షములో ప్రజలు ఆందోళనను చేపడతారనీ కూడా శ్రీ కె. సి. రంగయ్య పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

కరీంనగర్: సిద్దిపేట జూనియర్ కళాశాల విద్యార్థి శ్రీ చంద్రశేఖర్‌కు వ్యక్తిగత చాంపియన్‌షిప్ పిల్లలను శ్రీమతి ఎస్. సత్యవాణి రాష్ట్ర క్రీడా మంత్రి బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

భూ సంస్కరణల అమలులో జాప్యానికి బాధ్యత ప్రభుత్వానిదే: సాంబశివరావు

హైదరాబాదు, ఫిబ్రవరి 12:

ఆంధ్రప్రదేశ్ న్యాయాధికారుల బదలీ వార్షిక సమీక్షకనుగుణంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆనంద సాంబశివరావు అధ్యక్షతన సమావేశమైన న్యాయాధికారులు భూసంస్కరణల అమలులో ఆలస్యానికి కారణము ప్రభుత్వమేనని భూసంస్థానానికి సంబంధించిన కేసుల పరిష్కారానికి జుడిషియల్ ట్రిబ్యునల్‌ను నియమించాలని అదులు ప్రభుత్వము ఆదేశిస్తే ట్రిబ్యునలు నిర్ణయించినదే సమర్థించాలని, జుడిషియల్ ట్రిబ్యునళ్ల నిర్వహణలో ఒక కేసులు 2500 పెండింగులు నాటికి పరిష్కారమవుతాయని భావిస్తున్నామన్నారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆనంద సాంబశివరావు యింకా యిలా అన్నారు: "న్యాయ సూత్రాలు పలానా విధంగా వ్యవహరించాలంటే అందరు అనుగుణంగా రాజ్యాంగమును పరిరక్షించవలసి వుంటుంది. న్యాయస్థానాలు చట్టాలలోని లోపాలను చూపాయి. ఇందుకు ప్రభుత్వం బుద్ధిగా చూపాలి. రాజ్యాంగమును రక్షిస్తే న్యాయాధికారులు సమర్థవంతంగా పనిచేయగలరు."

"న్యాయ విభాగానికి అనుగుణంగా సిబ్బంది నియామకాలు జరగాలనే సమీక్షకునిది న్యాయపాలన కు పై పోలేంది.

"కోర్టులలో కేసులు పేరుకుపోవడానికి కారణం ప్రభుత్వానిదే. కంప్యూటర్ అప్లికేషన్లు వినియోగించడం ప్రభుత్వం ఎప్పుడూ ఆలస్యమే చేస్తుంది. కోర్టులలో పేరుకుపోయిన కేసులలో 50 శాతం వాటికి యిదే కారణం. అవసరమైన రికార్డులను ప్రభుత్వం పంపలేదు."

బాలిలో 2 నెలలపాటు కళా-సాంస్కృతిక తెప్పోత్సవాలు

జకర్తా, ఫిబ్రవరి 11:

బాలిలో ఈ ఏడాది జూన్ 20వ తేదీన ప్రారంభమయ్యే కళా సాంస్కృతిక తెప్పోత్సవంలో రామాయణ నృత్య రూపకంలో నటి నమూనా సాంప్రదాయక సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి.

బొమ్మలాటలు నృత్యాలు డ్రామాలు కూడా జరుగుతాయి. దక్షిణ బాలిలోని తీర ప్రాంతంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో "తెప్పల" పోటీలు జరుగుటం గమనార్హం.

చైనాపై సమితికి వియత్నాం ఫిర్యాదు

హనోయ్, ఫిబ్రవరి 12:

చైనా తమపై యుద్ధానికి పిలుపునిచ్చినదనీ నమీతం సమీపాన్ని వెంట నిర్వహించిన లక్ష్యంతో ప్రమాదకరమైన పరిస్థితిని పరిశీలించి ఆ పరిస్థితిని ఎదుర్కొనేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా వియత్నాం విదేశ వ్యవహార సమితిని కోరింది.

వియత్నాం ఉపప్రధాని సమితి కార్యదర్శి శ్రీ వాల్టర్‌కు భద్రతామండలి లక్ష్యపు నిర్ణయం లేఖలో చైనా— వియత్నాం పరిస్థితి ఉద్రిక్త పెరిగిందనీ చైనా 20 డివిజన్ల సైన్యాన్ని పంపనాది యుద్ధ సమీపాన్ని చాలా బాంబులను యుద్ధ యుద్ధ సామగ్రిని సమీకరించిందనీ ఆరోపించారు. ప్రతిరోజూ చైనా వియత్నాం భూభాగాన్ని ఉల్లంఘిస్తోందన్నారు. చైనా ఉపప్రధాని శ్రీ క్రిష్ణ విలువత్నాంపై యుద్ధం చేస్తామని బెదిరిస్తున్నారని ఆయన తన లేఖలో తెలిపారు. చైనా అధికారుల సమితి నియమావళిని అంతర్జాతీయ వ్యాపార సూత్రాలను ఉల్లంఘించారనీ ఆరోపించారు సంప్రతింపుల ద్వారా పరిష్కారానికి వియత్నాం సిద్ధమేనన్నారు.

విద్యార్థులకు ఉచితంగా మత గ్రంథాలు

తిరుపతి, ఫిబ్రవరి 12:

పుస్తకం కనీసం 10 పైసల నుండి ఒక రూపాయి వరకు ఉండే మత గ్రంథాలను టి.టి.డి వారు ప్రచురిస్తారు. విద్యార్థులకు ఉచితంగా పంచి పెడతారని ఎస్పీ క్యూటిస్ ఆఫీసరు శ్రీ పి. వి.ఆర్. కె.ప్రసాదు ఇక్కడ వెల్లడి చేశారు.

తిరుపతిలో జరిగే గీతా జ్ఞానయజ్ఞానికి ప్రారంభోత్సవం జరుపటానికి వచ్చిన స్వామి చిన్మయానందకు స్వాగతం చెబుతూ 270 మంది యువకులకు శిక్షణ ఇచ్చామని ఆదివారం జరిగిందని దేవాలయాల్లో 4 గంటల పేపు పేపరాయణ చెయ్యటానికి ఈ ఒక్కొక్కరికి నెలకు రు. 400 నుండి 600 దాకా జీతాలు ఇస్తారని ఆరోపణ అన్నారు.

ఈ ఉత్సవంలో ప్రత్యేకార్చన, రెండు నెలల పాటు జరిగే ఈ ఉత్సవం టూరిజం శాఖకు అదాయం నివ్వటమేకాక అనేక మంది విదేశీయులను ఆకర్షించ గలదని భావిస్తున్నారు.

గ్రామీణ వైద్యుల మహాసభలకు సన్నాహ సంఘం

కర్నూలు, ఫిబ్రవరి 12:

రాయలసీమ ఆయుర్వేదవైద్య సేవా సమితి ఆధ్వర్యంలో యిటీవల శ్రీ మహానందీశ్వర దేవాలయంలో శ్రీ బి. మాధవరావు అధ్యక్షతన సమావేశమైంది. ఎం. కె. ఆర్. వెంకట్రారావు మాట్లాడుతూ అహోబిల క్షేత్ర సమీపాన 1200 ఎకరాల ఆదవి సమీపాన యున్నదని ఆ భూమిలో మటంవారి చెరువు నీరు అడ్డమై పోయాందని అచ్చట పశువులను మేపడానికి రోగులు వైద్య శాఖవారు ప్రభుత్వములో సంప్రదించి సత్వర స్థావరము కృషి చేయాలని కోరారు. డా. శివలింగ రెడ్డి స్వాగతం తెలిపారు. డా. యస్. బాలన్న కృతజ్ఞతాదివం సమర్పించారు.

అధ్యక్ష సంఘానికి గౌరవాధ్యక్షులుగా శ్రీ సి. నరసింహాచార్యులు గౌరవ కార్యదర్శిగా శ్రీ బి. పోసేనప్ప నాయుడు అధ్యక్షులుగా డా. యస్. శివలింగ రెడ్డి కోశాధికారులుగా శ్రీ యస్. శిత్యరావు ప్రచార కార్యదర్శులుగా శ్రీ కె. బాలయ్య కార్యదర్శులుగా శ్రీ సి. సత్యనారాయణ ఆర్. రామయ్య 15 సభ్యులను ఎన్నుకున్నారు.





వాణ్యత. దానికోసమే ECtV నిరంతర కృషి చేస్తున్నది. అందుకోసమే ECtV పదే పదే రకరకాల పరీక్షలకు గురి అవుతుంది. నాణ్యానికి సంబంధించిన వివిధ పరీక్షలు జరుగుతూ వుంటాయి. ఉత్పత్తి అవుతున్న దశలో వివిధ స్థాయిల్లో పరికరాలను పరీక్షిస్తూ ఉంటారు. కూర్పు అయిన తరువాత 48 గంటలపాటు ఎక బిగిని పరీక్షించి లోపాలు ఉన్నాయేమో చూస్తారు. రవాణా అయిన తరువాత కూడా ప్రతి ECtV వేరువేరుగా కూలంకషంగా పరీక్షిస్తారు. ECtV నిర్దుష్టంగా ఉండడం కోసం. భద్రంగా మీకు చేరేలా చూడడం కోసం ఈ పరీక్షలు. ఇవికాక నాణ్యావరణ పరీక్షలు. తదితర పరీక్షలు ఎన్నో తరుచు జరుగుతూ ఉంటాయి. వీటన్నిటి కారణంగానే ECtV అన్ని పరీక్షలకు నిలబడగల టివి అవుతున్నది. హెచ్చుతగ్గులు లేని ధ్వని ప్రసారం. నిర్దుష్ట ప్రదర్శన ECtV మీకు అందించగలుగుతున్నది. ECtV విక్రయానంతరం సర్వీసింగులో కూడా నాణ్యత ఉంది. మా ECtV లో ఏదైనా లోపం ఉందనుకున్న పక్షంలో సుశిక్షితులయిన మా ఫ్యాక్టరీ ఇంజనీర్లు మీ సమక్షంలో ఉంటారు.

చక్కని ప్రసారానికి అవసరమయ్యే పరికరాలను ECtV సమకూరుస్తుంది.

- ఇసిఐఎల్. ప్రత్యేకంగా తయారుచేసిన ఎంటెనా,
- ఇసిఐఎల్. హార్డ్‌బి రెగ్యులేటర్లు,

ఫ్రీ.5 పైజ 51 పి.మా.

ECtV అప్సర
మల్టీ బాండ్ కలర్ టివి (తలుపులతో) రూ. 2983.50*
హెచ్.డబ్ల్యు. 303
సింగిల్ బాండ్ టివి రూ. 2572.10*

ECtV ఎంబోడ్
మల్టీ బాండ్ టివి రూ. 1971.88*

* ఎక్సయిజ్ సుంకంతో కలసి. స్థానిక పన్నులు మరియు ఇతర పరికరములు అదనం.

ASP/EC/7816

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
హైదరాబాద్ - 500 762.

హైదరాబాదు సేల్సు ఆఫీసు: సాగర్ వ్యూ, క్రింది అంతస్తు, లిబర్టీ టాకీస్ పక్క,
హైదరాబాద్. ఫోన్లు: 223148/223427

మీకు కలర్ లేదు. మా ECTV ని మా సర్వీసు సెంటర్ ద్వారా సర్వీసు చేయబడేటట్లు చూడండి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna Phones: 36992, 35867.